

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 16 | అక్టోబర్ | 2025 | పేజీలు : 22


## దొంతి మాధవ రెడ్డి తల్లికి సీఎం రేవంత్ నివాళులు

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పిజిఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలతో కలిసి దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి





సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, ఆగస్టు 15 మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బుధవారం పరామర్శించారు. దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా కాజీపేట ప్రశాంత్ నగర్ సమీపంలోని పిజిఆర్ గార్డెన్ లో మాతృ యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మిగతా 2లో..

## జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో 204 కొనుగోలు కేంద్రాలు

అందుబాటులో 26 లక్షల గోనె సంచులు

1.8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

సకాలంలో చెల్లింపులకు చర్యలు

3 లో



## ఇంటర్ లోకల్ క్యాడర్ తాత్కాలిక బదిలీలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

17 నుండి దరఖాస్తుల ఆహ్వానం 4లో..

## పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

5 లో



## ల్యాండ్ ఆక్విజేషన్ త్వరగా పూర్తి చేయాలి

భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం త్వరితగతిన చెల్లించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



7 లో

## సూర్య కథనానికి స్పందన

స్పందించిన వ్యవసాయ శాఖ అధికారులు


కపాస్ కిసాన్ యాప్ గురించి వ్యవసాయ క్షేత్రాల్లో అవగాహన

6 లో



## కోటగుళ్ల లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ సందడి

పదిరోజుల శిక్షణలో భాగంగా ఆలయ సందర్శన



5 లో

## మావోయిస్టు అగ్రనేత తక్కళ్లపల్లి వాసుదేవరావు లొంగుబాటు..?



5 లో

# దొంతి మాధవ రెడ్డి తల్లికి సీఎం రేవంత్ నివాళులు













మొదటి పేజీ తరువాయి..
శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, రఘువీర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, ఇతర ప్రముఖులు హాజరు కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం



చేశారు.

### సీఎంకు ఘన స్వాగతం...

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర



సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ సుబేదారి లోని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగారు. దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు హెలికాప్టర్ ద్వారా ఆరట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, యశస్విని రెడ్డి, కే ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు





స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆరట్స్ కళాశాల మైదానం నుండి రోడ్డు మార్గం లో పీజీఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరట్స్ కళాశాల మైదానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు.

వరంగల్ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించిన అనంతరం ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి హెలికాప్టర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లతో బయలుదేరారు. హెలిపాడ్ వద్ద మంత్రులు అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు పోరిక



బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.















# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

## నార్కోటిక్ డిపార్ట్మెంట్ డిఎస్పి - రమేష్ బాబు

వరంగల్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని నార్కోటిక్ డిపార్ట్మెంట్ డిఎస్పి రమేష్ బాబు సూచించారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారిని రాజమణి అధ్యక్షతన నషాముక్త భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం జు ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ యాకూబ్ పుర,వరంగల్ లో విద్యార్థులకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పిస్తూ మాదకద్రవ్యాల నిషేధం అనే థీమ్ తో రంగుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ ముగ్గుల రూపంలో





తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్కోటిక్ డిపార్ట్మెంట్ డిఎస్పి రమేష్ బాబు విద్యార్థులు వేసిన ముగ్గులను చూసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని,మత్తు పదార్థాలు లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ హేమంత్ మాట్లాడుతూ తాత్కాలిక ఆనందాల కోసం యువత మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు షీల్ ల తోపాటు సర్టిఫికెట్స్ అందచేశారు.ఈ కార్యక్రమంలో నాశముక్తి భారత్ అభియాన్ సిబ్బంది పావని,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విశిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## భూపాలపల్లి డిపిఆర్వో శ్రీనివాస్

## సాహిత్య కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి, టౌన్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య:ఈ నెల 26న హన్మ కొండలోని కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించే విశిష్ట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని భూపాలపల్లి డి పి ఆర్ ఓ శ్రీనివాస్ అన్నారు. బుధవారం డిపిఆర్ఓ కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడుగా విధులు నిర్వహిస్తున్న వాగ్గేయ కారుడు మైస ఎర్రన్న ఈ నెల 26న ఆదివారం ఉదయం 11 గంటలకు హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రంలో 40 మందిపైగా రచయితలకు సంబంధించిన 150 గేయాలను సాహిత్యం చూడకుండా ఏకధాటిగా వేదికపై ఆలపించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ



శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రజలకు పరిచయం చేసే విశిష్ట కార్యక్రమంగా ఇది నిలుస్తుందని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ సంగీత కార్యక్రమాన్ని వీక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాకారులు స్వప్, రవి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

ములుగు టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య : రైతులు పండించిన పంట కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలో సివిల్ సప్లై శాఖ ద్వారా 2025-26 ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకుగాను అధికారులు సన్నద్ధమ య్యారు. నిబంధనల మేరకు వడ్లు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 204 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయిం చారు. ఐకేపీ ద్వారా 59, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) 108, డీసీఎంఎస్ 2, అలాగే ఉక్కులు, ఎఇఇలు కలిపి 35 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. రైతులు తమ గ్రామాలకే సమీపంలో ధాన్యం విక్రయించుకు నేలా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో 1.8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకొని అవసరమైన 37లక్షల గోనె సంచులను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటికే 26లక్షల సంచులు గోడౌన్లలో ఉన్నాయని, మిగిలిన 11లక్షల సంచులు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ప్రతీ కొనుగోలు కేంద్రంలో తాగునీరు, నీడ కోసం షెడ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, ప్యాడీ క్లీనర్లు, హస్క్ రిమూవర్స్, గ్రెయిన్ క్యాలిఫయర్స్, టార్పాలిన్లు తదితర అన్ని వసతులు కల్పించనున్నారు.

### కేంద్రాల నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సివిల్సప్లై అధికారులతో కలిసి ప్రత్యేక శిక్షన నిర్వహించారు. కేంద్రాల



ఇన్చార్జ్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఆదర్శ రైతులు, హార్వెస్టర్ ఆపరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. తేమ శాతం ఎంత ఉండాలి, మ్యాచుర్ తీసిన ధాన్యం మాత్రమే మిల్లులకు తరలించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. రైతులకు ఇబ్బంది కలిగించినా, మోసాలకు పాల్పడినా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాతావరణ యాప్ ద్వారా రైతులకు ముందస్తు అలెర్ట్ ఇచ్చేందుకు సైతం చర్యలు తీసుకోనున్నారు.

### నిబంధనల మేరకు కొనుగోలు చేపడుతాం : రాంపతి, సివిల్ సప్లై డీఎం, ములుగు

జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. నిబంధనల మేరకు రైతుల నుంచి కొనుగోలు చేపడుతాం. తేమ శాతం సక్రమంగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకుంటాం. రైతులకు గత సీజన్లో 72 గంటల్లోపే చెల్లింపులు చేపట్టాం. ఆ అనుభవంతో ఈసారి ఇంకా వేగంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఖరీఫ్ సీజన్లో మంచి దిగుబడి వస్తుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయిపై దాడిని ఖండిస్తూ నిరసన



ములుగు టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్, సూర్య: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం ఎంసిపిఐ(యు), ఆర్ఎంపిఐ పార్టీలు సంయుక్తంగా నిరసన తెలిపారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ముసుగులో బీజేపీ ప్రభుత్వం మానవతా విలువలను, రాజ్యాంగ సూత్రాలను ధ్వంసం చేస్తోందని అన్నారు. మోడీ-అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద శక్తులకు ప్రోత్సాహం ఇస్తోందన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై బూటు దాడి, దళితులపై దౌర్జన్యాలు ఆ కుట్రలో భాగమేనని విమర్శించారు. భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని, కానీ బీజేపీ ప్రభుత్వం వాటిని కించపరుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా మతోన్మాద దాడులను ఆపాలని, లేక యెడల ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసనలో జిల్లా కమిటీ సభ్యులు జంగిల్ సుధాకర్, రాస రాజన్నతో పాటు సూరయ్య, మాతయ్య, కుమారస్వామి, జక్కుల ఐలయ్య, మిరాల కోటి, బోయిన సాంబయ్య, వేముల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం సబబు కాదు



ములుగు టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా బీజేపీ నాయకులపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు కేసులను పెట్టడం సబబు కాదని బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యంగా స్థానిక మంత్రి సీతక్క ప్రేరణతో బీజేపీ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, ప్రజల సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తిన బీజేపీ నాయకులపై కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ అధికార దుర్వినియోగమని ఆయన విమర్శించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడరని, కాంగ్రెస్ పార్టీ అణచివేత రాజకీయాలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని బలరాం గారు స్పష్టం చేశారు. 21 మంది బీజేపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని, ప్రజలతో, ప్రజాస్వామ్యంతో ఆడుకోవడం కాంగ్రెస్ పార్టీ తీరుగా మారిందన్నారు. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది కాదని ఆయన హెచ్చరించారు. ములుగు జిల్లాలో ప్రజల హక్కుల కోసం, ప్రజల సంక్షేమం కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. అధికార అహంకారంతో వ్యవహరిస్తు న్న కాంగ్రెస్ పార్టీ చర్యలకు ప్రజల తీర్పు తప్పదన్నారు. ఈ కార్యక్ర మంలో అడ్వకేట్ కన్నోజు సునీల్ కుమార్తో పాటు కోర్టుకు హాజరైన నాయకులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, వాసుదేవా రెడ్డి, కొత్త సురేందర్, భూక్యా జవహర్ లాల్, శ్రీలమంతుల రవీంద్రాచారి, నగరపు రమేష్, జినుకల కృష్ణాకర్ రావు, రాకేష్ యాదవ్, రాయంచు నాగరాజు, గాధన్ కుమార్, రవి రెడ్డి, బైకాని మహేందర్, చల్లూరి మహేందర్, సిద్దార్థ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ల్ తో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 15,మేజర్ న్యూస్ (సూర్య):ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లు,రెవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, డిఆర్డీఏ, మెప్మా, గిరిజనశాఖ సంబధిత అధికారులతో కలిసి రాష్ట్ర పౌర సరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామాక్రిష్ణరావు లు హైద్రాబాద్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయాలని తగు సూచనలు సలహాలు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఆర్డిఓ పిడి మధుసూదనరాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరా శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై క్రిష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ విజయ, గిరిజన కార్పొరేషన్ అధికారి దేవ్, ఆర్టీవో జైపాల్ రెడ్డి, ఎల్డిఎం యాదగిరి, సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి






జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమావేశం నిర్వహించారు.గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ సిబ్బంది శిక్షణ తరగతులు రవాణా, గన్ని సంచులు, తార్పాలిన్లు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమావేశం నిర్వహించారు ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**జిల్లాలో 242 ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

జిల్లాలో ఐకెపి 59, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ,168, గిరిజన కార్పొరేషన్ 13, మెప్మా 2, మొత్తం కలిపి (242) ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుండి ధాన్యమును సేకరించుటకు పక్కా ప్రణాళికతో, పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, లీగల్ మెట్రోలజీ, మార్కెటింగ్, లీడ్ బ్యాంక్, రెవెన్యూ, పోలీస్, తదితర అన్ని విభాగాల సిబ్బందిని సమన్వయపరిచి ధాన్యం కొనుగోలను విజయవంతంగా నిర్వహించాలని, రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల వద్ద రైతుల కోసం త్రాగునీరు, వైద్య క్యాంపులు, తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

# ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించాం

**ఈ సీజన్ లో మరింత పెరిగే అవకాశం**

**రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

భూపాలపల్లి,సూర్య ప్రతినిధి అక్టోబర్ 15 మేజర్ న్యూస్: ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్.కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం నుండి వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసిజిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్ సాధించిందని,అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడొద్దని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు సత్వరమే నమోదు చేయాలని తెలిపారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు చేస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



మాట్లాడుతూధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ౽ రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, సహకార, డిఆర్డిఓ మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చాలా కీలకమని తెలిపారు. అవసరమైన పరికరాలు కొరకు ముందుగానే ఇండెన్ట్ ఇవ్వాలని సూచించారు. అకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి అందజేసిన చెక్కు లిస్టు ప్రకారం నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. క్రాప్ బుకింగ్ చేయాలని క్రాప్ బుకింగ్ చేయని పంటలకు వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాల్యా నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఆర్డిఓ బాలకృష్ణ, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని తదితరులు పాల్గొన్నారు.



## జిపిఓలు బాధ్యతగా పనిచేయాలి

**రెవెన్యూ శాఖకు జి.పి.ఓ లు కళ్ళు లాంటి వారు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్ 15 మేజర్ న్యూస్: జిపిఓలు బాధ్యతగా పనిచేయాలని రెవెన్యూ శాఖకు జి.పి.ఓ లు కళ్ళు లాంటి వారనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నూతనంగా నియమితులైన



జి.పి.ఓ లకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై విధుల పట్ల జి.పి.ఓ లకు మార్గదర్శక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ విధులు అత్యంత కీలకమని, చాలా బాధ్యతాయుతమైనవనిజి.పి.ఓ లు గ్రామాల్లో ప్రభుత్వా నికి కళ్లు, చెవులు లాంటి వారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం వారి ప్రధాన బాధ్యతని తెలిపారు. భూముల సమస్యలు, రైతుల ఇబ్బందులు, ప్రజల అభ్యర్థనలను మొదటగా గుర్తించేది జి.పి.ఓ లేనని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ప్రతి జి.పి.ఓ ఈ చట్టంపై పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 54 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలనలో జి.పి.ఓ లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శ కంగా పరిష్కరించాలన్నారు.గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా అవినీతి లేదా అక్రమాలకు పాల్పడితే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మన కర్తవ్యమని గుర్తుంచుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.జి.పి.ఓ లు తమ పనిని సేవా దృక్పథంతో, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వర్తిస్తే, భూ భారతి కార్యక్రమం విజయవంతమవు తుందని కలెక్టర్ రాహుల్ శర్మ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, జిపివోలు పాల్గొన్నారు.

## ఇంటర్ లోకల్ క్యాడర్

## తాత్కాలిక బదిలీలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

**17 నుండి దరఖాస్తుల ఆహ్వానం**

నెక్కొండ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ ( సూర్య): ఇంటర్ లోకల్ క్యాడర్ బదిలీల కోసం నిరీక్షిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది.టెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ లోకల్ క్యాడర్ తాత్కాలిక బదిలీలు / డిప్యూటేషన్ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యా సంచాలకుడు డా. ఈ. నవీన్ నికోలస్ పేరిట పేరిట బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 6 డిసెంబర్ 2021న జారీ అయిన జీవో 317, 4 ఏప్రిల్2022 న జారి అయిన నెంబర్ 46 ప్రకాం అర్హులైన టీచింగ్ , నాన్-టీచింగ్ సిబ్బంది అక్టోబర్ 17 నుండి అక్టోబర్ 24, 2025 వరకు దర ఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులు ఆన్లైన్లో schooledu .telan gana.gov.in వెబ్సైట్లో మాత్రమే సమర్పించాలనీ పేర్కొన్నారు. ఖాళీల లభ్యతను బట్టి దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యా అధికారులను అర్హులైన సిబ్బందికి సూచనలు ఇవ్వాలని, దరఖాస్తుల ప్రతులను సంబంధిత ఆర్జెడి డీఈవో కార్యాలయాలకు సమర్పించా ల్సిందిగా ఆదేశించారు.

# ఆలయాల అభివృద్ధి జరగాలి

**భక్తులకు మెరుగైన సదుపాయాలను కల్పించాలి**

**ఆలయాల భూములను కాపాడాలి**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ఆలయాల అభివృద్ధి కి పూర్తి సహకారం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో గల అన్ని దేవస్థానాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ పరిధి లో గల ప్రధాన ఆలయల పైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ రామ క్రిష్ణ రావు లతో కలిసి దేవస్థానాల చైర్మన్, ఈఓ , రెవిన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో గల అన్ని దేవస్థానాల అభివృద్ధి కి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు.జీడికల్ రామచంద్ర స్వామి ఆలయం, చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ తిరుమలనాథ స్వామి ఆలయం, నవాబ్ పేట కోదండ రామస్వామి ఆలయం, చిన్నపెం డ్యాల లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, జఫర్ గడ్ లక్ష్మి నరసింహ స్వామి



ఆలయం మొత్తం ఆరు దేవస్థానాలకు సంబందించి ఆలయల అభివృద్ధి పైన క్షుణ్ణం గా రివ్యూ నిర్వహించారు.నవంబర్ 10 వ తేదీన జరిగే జీడికల్ లక్ష్మి నర్సింహా స్వామి కళ్యాణన్ని పురస్కరించుకొని తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

సీసీరోడ్ వేయడం, ల్యాండ్ లేవలింగ్, జంగిల్ క్లియరెన్స్, మొక్కలను నాట డం అలాగే ఫెన్సింగ్, సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు, తదితర చర్యలను వెంటనే చేపట్టాలన్నారు.భక్తులు ఉండేందుకు రూమ్ లను నిర్మించాలన్నారు.భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నారు. కోదండ రామస్వామి గుడిలో కోతుల బేడద ను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్న పెండ్యాల లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానం కి సంబందించి రోడ్, విద్యుత్ సదుపాయాలను కల్పించాలని పేర్కొన్నారు.దేవాలయాల భూములు అన్యాక్రాంతం కావద్దని,దేవస్థానం పేరు మీదున్న అన్ని భూముల సర్వే జరిపించిరికార్డ్ లు పక్కాగా ఉండలని, హద్దులను పెట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అందుకు తగ్గట్టుగా రెవిన్యూ పరంగావేగవంతం గా చర్యలు తీసుకుంటామన్నారు.దేవాలయల భూములను త్వరగాసర్వే చేపిస్తామని పేర్కొన్నారు.ఎండోమెంట్ అధికారులతో కో ఆర్డినేట్ చేసుకొనిహద్దు లను ఏర్పాటు చేయాలనీ తహసీల్దార్ లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశం లో జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీ ఓ లు గోపీరామ్, వెంకన్న స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, లింగాలఘనపూర్ జఫర్ గడ్, రఘునాథ్పల్లి తహసీల్దార్ లు, జీడికల్, చిల్పూర్ దేవస్థానం కమిటీ చైర్మన్ లు, దేవస్థానాల ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం



ఏటూరు నాగారం, అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఎస్. సి. కాలనీ అంగన్వాడీ సెంటర్ సమీపంలో ఒక కోటి యాబై లక్షల రూపాయల నిధులతో ముస్లీం కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది అని సీతక్క అన్నారు. పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పనిచేస్తుందని మంత్రి అన్నారు. ముస్లిం మైనార్టీల కోసం గతంలో ఖబ్రస్తాన్ లకు ప్రహరీ గోడ లకు నిధులు ఇచ్చామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ మొదటి విడతలో ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు 140 ఇండ్లు మంజూరి చేసామని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం జామ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా మాట్లాడు తూ ముస్లిం మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేసినందుకు మంత్రి కి ముస్లిం సోదరుల తరుపున సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలి పారు. కార్యక్రమంలో జమ మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, కోశాధి కారి సుజావత్ సర్కార్, సులేమాన్, గీయా, అక్బర్, అబ్దుల్ రావుఫ్, వాజిద్ , చాంద్, ఖలీల్, గౌస్, షరీఫ్ ఖాన్, సలీం, గని , ఖాజా, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కమిటి సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.



# కోటగుళ్ల లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ సందడి

**పదిరోజుల శిక్షణలో భాగంగా ఆలయ సందర్శన**

గణపురం,రూరల్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను బుధవారం వరల్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 10 రోజుల శిక్షణలో భాగంగా సందర్శించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఇరాన్ దేశం నుండి శిక్షణ నిమిత్తం రామప్ప లో జరుగుతున్న వరల్ హెరిటేజ్ వాలంటీస్ క్యాంపు కి వచ్చిన శిక్షణ విద్యార్థిని విద్యార్థులు శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సందర్షణలో భాగంగా గణపురం కోటగుళ్లను సందర్శించారు. డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ వారికి దేవాలయాల చరిత్రను వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు గ టెక్నికల్ గా గణపురం దేవాలయం ఆర్కిటెక్చర్ ను వివరించారు. వారి వెంట కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ శ్రీధర్ రావు కోఆర్డినేటర్ వరల్ హెరిటేజ్ క్యాంప్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు అగ్రనేత తక్కళ్లపల్లి వాసుదేవరావు లొంగుబాటు..?

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామం నుండి నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్వార్ ఉద్యమం వైపు ఆకర్షితుడైన తక్కళ్లపల్లి వాసుదేవరావు అజ్ఞాతంలోకి వెళ్లారు. కాగా వాసుదేవరావు పోలీసుల ఎదుట లొంగిపోను న్నట్లు సమాచారం.కాగా తక్కళ్లపల్లి వాసుదేవరావు తొలుత కాకతీయ వర్సిటీ సీపీఐ(ఎంఎల్)పీపుల్స్వార్ అనుబంధ రాడికల్ స్టూడెంట్ యూనియన్కు నాయకత్వం వహించారు.వాసుదేవరావు ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హన్మ కొండ మండలం కాజీపేటలో ఉన్న ఫాతిమా స్కూల్లో సెకండరీ స్కూల్ విద్యను అభ్యసించారు.కాకతీయ యూనివర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్కు (ఆర్ఎస్ యు)నాయకత్వం వహిస్తూ ఆతర్వాత ఏర్పడిన పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులో అజ్ఞాతంలోకి వెళ్లారు.ప్రస్తుతం వాసుదేవ రావు వయసు 60ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో 38ఏళ్ల క్రితమే తక్కళ్లపల్లి వాసుదేవరావుపై క్రైమ్ రిపోర్టు నమోదైంది.తండ్రి భిక్షపతిరావు అనారోగ్య సమస్యలతో కొన్నేళ్ల క్రితం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.హన్మకొండ గోపాల్ పూర్లో నివాసం ఉంటున్న సోదరుడు సహదేవరావు దగ్గర తల్లి సరోజన ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.వాసుదేవరావు అలియాస్ ఆశన్నను తామెప్పుడూ చూడలేదని గ్రామస్తులు తెలిపారు.



## బుగులోని జాతరను ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**అధికారులు, నాయకులతో కలిసి అభివృద్ధి పనులు పరిశీలన**



రేగొండ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరను ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం ఆయన తిరుమలగిరి గ్రామ శివారులో గల జాతర ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుమారు రూ.2 కోట్ల వ్యయంతో మెట్ల వెడల్పు, కోనేరు, మంచినీటి బావి వంటి సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టామని, అంతేకాక కొత్తపల్లి, తిరుమలగిరి, జగ్గయ్యపేట గ్రామాల నుంచి జాతర వరకు రూ.5.5 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, గుత్తేదారుల ను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ గంగుల రమణారెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, మండలాధ్యక్షుడు నర్సయ్య, పాక్స్ చైర్మన్ విజ్జన్ రావు, నాయినేని సంపత్ రావు, నిమ్మల విజేందర్, రొంటాల వెంకటస్వామి, అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కట్ల మధుసూదన్ రెడ్డి, ఆకుతోట తిరుపతి, ధర్మకర్త మామిడాల సందీప్, సిరంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి

**గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్య రాకుండా చూడాలి**

**పుట్టిన పిల్లలకు పోలియో, ఇతర టీకాలు సరియైన సమయానికి ఇవ్వాలి**

**ఎమ్మెల్యే డా. మురళి నాయక్**

**పోషణ మాసం కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య):బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో గిరిజన భవన్ నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించిన మేరకు పోషణ మాసం కార్యక్రమం మహబూబాబాద్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న క్లస్టర్ల ను కలిపి పోషణ్ అభియాన్ పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.గర్భిణీ స్త్రీ పేరు నమోదు చేసిన నాటినుండి పోషణ గురించి వివరిస్తూ ఏ సమయానికి ఏ టీకాలు తీసుకోవాలో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్య రాకుండా గర్భిణీ స్త్రీలు నార్మల్ డెలివరీ అయ్యేటట్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని,పిల్లలు జన్మించిన తర్వాత వారికి పోలియో,ఇతర టీకాలు సరియైన సమయానికి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలియో రహిత ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు అయ్యే దిశగా పనిచేయాలని,బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా చైల్ లేబర్ యాక్ట్ ప్రకారంగా చిన్న పిల్లలను పనిలో ఉండకుండా బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు వారిని విక్రయించకుండా, అబార్షన్లు చేసుకోకుండా చూడాలని, ఆడపిల్లలను సంరక్షించే విధంగా చూడాలన్నారు.ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పప్పు దినుసులు, బాలామృతం వారికి అందే



విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం వేడుక, చిన్నారులకు విద్యాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ఆశీర్వచనాలు అందించి సంతోషాన్ని పంచారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ శిరీష, విడబ్ల్యూ సబిత, ఏసిడిపిఓ అఖిల, మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా నాయకులు, అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సూర్య కథనానికి స్పందన

# స్పందించిన వ్యవసాయ శాఖ అధికారులు

**కపాస్ కిసాన్ యాప్ గురించి**

**వ్యవసాయ క్షేత్రాల్లో అవగాహన**



దంతాలపల్లి,అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తి అమ్మకం అనే శీర్షిక పేరిట ఈ నెల 14 న ప్రచురితమైన సూర్య కథనానికి మండల వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. మండలంలోని రేపోణి,లక్ష్మీపురం గ్రామాల శివారులో బుదవారం పత్తి పంటల క్షేత్ర పర్యటనలు చేసి కిసాన్ కపాస్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు.మండల



స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తి అమ్మక

ప్రత్యేక యాప్ ను రూపొందించిన సీసీఐ

స్లాట్ బుకింగ్ తో పత్తి రైతుకు తిప్పలు తప్పవా

చదువురాని రైతుల పరిస్థితి ఏంటని సందేహాలు

కొనుగోలు ప్రారంభం కాకముందే రైతులకు అవగాహన కల్పించాలి





వ్యవసాయ అధికారి వాహిని మాట్లాడుతూ కిసాన్ కపాస్ యాప్ గురించి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని రైతులకు ఎల్లప్పుడూ అందజేస్తామని,పత్తిని రైతుల మొబైల్ ఫోన్ ద్వారా యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని మిల్లులకు తీసుకపోవడం ద్వారా మిల్లుల వద్ద అధిక సమయం వేచి చూడాల్సిన అవసరం లేకుండా ఉంటుందని తెలిపారు.అదే విధంగా ఈ యాప్ ద్వారా మధ్య వర్తుల ప్రమేయాన్ని నిర్మూలించి రైతులకు మద్దతు ధర కల్పించడానికి అవకాశం ఉందని అన్నారు.కావున పత్తి పండించిన రైతు సోదరులందరూ పత్తిని మిల్లులకు తరలించే ముందు కిసాన్ కాపాస్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని వెళ్లాల్సిందిగా సూచించారు. యాప్ కు సంబంధించిన ఏ విధమైన సందేహాలున్న వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు ఇస్తారని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్,రైతులు ఆది మల్లయ్య,కోడి స్వామి,నల్ల ఆంజనేయులు, నల్ల మోహన్రావు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు

# అధికార యంత్రాంగం సిద్ధం కావాలి



మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు

48 నుంచి 72 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము జమ

8342 కొనుగోలు కేంద్రాల ద్వారా

80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి

ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 15 (మేజర్ న్యూస్): భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానా కాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాలు సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్నిబ్యాగులు, వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేర శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురు చూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు 48 నుంచి 72 గంటలలోగా




రైతుల ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద డ్రైయర్ లను ఏర్పాటు చేయాలని, అందుబాటులో ఉన్న మ్యానువల్ ప్యాడీ క్లీనర్లను కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. టార్పాలిన్ కవర్లు ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శ్రీనివాసరావు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేని, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాంపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ ఆక్విజేషన్ త్వరగా పూర్తి చేయాలి

### భూములు కోల్పోయిన రైతులకు

### నష్ట పరిహారం త్వరితగతిన చెల్లించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: ల్యాండ్ అక్విజేషన్ త్వరగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే పనుల ల్యాండ్ అక్విజేషన్ పురోగతి పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి , ఆర్డిఓ ఉమారాణి, నేషనల్ హైవే పిడి దివ్య తో పాటు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా






కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే 163 మంచిర్యాల్ వరంగల్ ఖమ్మం జిల్లాల ను కలుపుతూ ఏర్పాటు చేసిన నేషనల్ హైవే మొత్తం 165.11 హెక్టార్ల ల్యాండ్ అక్విజేషన్ కుగానుఇప్పటివరకు 159.96 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తి అయిందని మిగతా పెండింగ్ 27.21 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ కోర్టు కేసుల తో పెండింగ్ లో ఉందని తెలిపారు. ఈ పెండింగ్ అక్టోబర్ 21 వరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూమి కోల్పోయిన రైతుల నష్టపరిహారం త్వరితగతిన చెల్లించి ల్యాండ్ ఆక్విజేషన్ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏ డి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో ఇంచార్జ్ ల్యాండ్ ఆక్విజేషన్ సూపరెంటెంట్ విశ్వ ప్రసాద్, గీసుకొండ ,సంగెం,పర్వతగిరి, నెక్కొండ తహసీల్దార్లు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కాంతమ్మ ఇటీవల మరణించిన నేపథ్యం లో బుధవారం హన్మకొండ లోని పి జీ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొననుటకు గాను హన్మకొండ ఆర్ట్స్ సైన్స్ కళాశాల మైదానం హెలిప్యాడ్ వద్ద కు చేరుకున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు

## మహిళా రైతులకు

## వ్యవసాయ యాంత్రికరణ పథకం

### మండల వ్యవసాయ అధికారి బి శ్రీజ



మల్హర్, అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య :మల్హార్ రావు మండలంలో భూమి, పట్టా పాస్ బుక్ ఉన్నా మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా యాభై శాతం రాయితీతో మొత్తం 131 రకాల పనిముట్లు కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని బి శ్రీజ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆధార్ కార్డు,పాసుపోర్టు సైజ్ ఫోటో సంబంధిత పత్రాలు జత చేసి కొయ్యూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, లేదా తాడిచర్లలో అందజేయాలని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చివరి గడువు ఈనెల 22 వరకు అని తెలిపారు.

## పత్తి రైతులు నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలి

నెక్కొండ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు పత్తిని విక్రయించదలచిన రైతులు నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలని , సీసీఐ,మార్కెటింగ్ శాఖ సూచనలను అనుసరించి పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని నెక్కొండ మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్ సూచించారు.2025 26 సంవత్సరానికు గాను పత్తి కి ప్రభుత్వ కనీస మద్దతు ధర 8110 లుగా నిర్ణయించనైనదన్నారు.. తమ పత్తి సరుకును సీసీఐ వారికి అమ్ముటకు గాను జిన్నింగ్ మిల్లుకు తీసుకు వచ్చే ముందే వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పత్తి పంట వేసినట్లు రైతులు నమోదు తప్పని సరిగా చేసుకోవాలన్నారు.తర్వాత సీసీఐ వారి కపాస్ కిసాన్ యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని అమ్మకానికి వచ్చే ముందు స్లాట్ బుక్ చేసుకొని రావాలన్నారు. స్లాట్ బుక్ చేసుకొని వచ్చిన వారి పత్తిని మాత్రమే సీసీఐ వారు కొనుగోలు చేస్తారన్నారు. అలాగే పత్తిని బాగా ఆరబెట్టి చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకుని తీసుకు రావాలన్నారు. ఇలా తీసుకువొచ్చిన పత్తి కి సరైన ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందన్నారు .పత్తి తేమ శాతం 8 నుండి 12 లోపు ఉండాలని. 8 శాతం కన్నా ఎక్కువగా ఉంటే ఒక్కో శాతం పెరిగే కొద్దీ క్వింటాలుకు 81 రూపాయలు ధర తగ్గుతుందన్నారు. 12 శాతం కన్నా ఎక్కువగా ఉన్న పత్తిని సీసీఐ వారు కొనుగోలు చెయ్యరని స్పష్టం చేశారు.. తదుపరి జిన్నింగ్ మిల్లుకు వచ్చేటపుడు రైతు వెంట ఆధార్ కార్డ్ జిరాక్స్ , పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ నంబర్ ఫోన్ వెంట తెచ్చుకోవాలన్నారు. ఆధార్ తో అనుసంధానం అయిన బ్యాంకు నందు మాత్రమే మీ యొక్క పత్తి అమ్మిన డబ్బులు జమచేయబడుతాయన్నారు.రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై ఫోన్ నెంబర్ 18005995779 , వాట్సప్ చాట్ సేవలకై 8897281111 లను వినియోగించుకోవాలన్నారు

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు


**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా**

**సమీక్షించిన మంత్రులు**






వరంగల్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల పై కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 3.15 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచన వేశామన్నారు. జిల్లాలో 258 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాగా, జిల్లాకు 1200 అదనపు టార్పాలిన్లు కేటాయించాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు లు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పరచుకొని సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని హితవు పలికారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ, ఇంచార్జి డీఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 15 మేజర్ న్యూస్: హన్మకొండ పర్యటనలో భాగంగా బుధవారం ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం లో హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసి ఘన స్వాగతం పలికారు.



## ట్రాస్ఫర్ స్టేషన్ లో రోడ్ల నిర్మాణానికి

# సమగ్ర ప్రణాళిక రూపొందించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**బాలసముద్రం లోగల ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలన**

**కొత్త వాహనాలకు పీరియాడిక్ సర్వీసింగ్ జరిగేలా చర్యలు**



హనుమకొండ టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: బాలసముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ లో గల ట్రాస్ఫర్ స్టేషన్ లో రోడ్ల నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హన్మకొండ లోని బాల సముద్రం లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి సమర్ధవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్లో వెహికల్ వెయిటింగ్ కు ఎంత సమయం అవుతుందని, స్వచ్ఛ ఆటో ఒక ట్రిప్పు చెత్త ను యంత్రం లోకి వేయడానికి ఎంత సమయం తీసు కుంటుందని ప్రతిరోజు ఒక క్యాంపాక్టర్ ఒక టిప్పర్ ఎన్ని ట్రిప్పులు వేస్తుంద ని, రికారడ్స్ పక్కా గా నిర్వహించాలని తెలిపారు. చెత్త వాహనాలకు చెందిన వాస్తవ సమాచారం నమోదు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. డిస్పోజల్ సమయం సరిగా ఉందా లేదా అని కమిషనర్ ఎంక్వైరీ చేశారు. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో అంతర్గత రహదారులు సరిగా లేవని ఏ విధంగా రోడ్లు ఏర్పాటు చేయవచ్చు అనే అంశానికి అభివృద్ధి పనులకు చెందిన రోడ్లు పార్కింగ్ సంబంధిత సమగ్ర అంశాలతో ప్లాన్ తయారు చేయాలని పేర్కొన్నారు. వాషింగ్ ఏరియా పరిశుభ్రంగా ఉండాలని వాష్ ఏరియా బయటి వైపు ఉండేలా చూడాలని అన్నారు. లీచేట్ వెళ్లిపోవడానికి డ్రైనేజీ ఏర్పాటు ఉండాలని , కొత్త వాహనాలు వచ్చినప్పుడు రెగ్యులర్ గా వాటికి నిర్వహించే పీరియాడిక్ సర్వీసింగ్ జరగాలని తెలిపారు. వాహనాల రిపేరింగ్ లు తగ్గించే విధం గా వాహనాలు సక్రమం గా నిర్వహించేలా చూడాలని , పెట్రోల్, డీజిల్ ఆటోలలో ఏ ఆటోల నిర్వహణ సులభం అని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ డంప్ యార్డు లాగా కాకుండా పరిశుభ్రంగా ఉండాలని అందుకు అనుగుణం గా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ లు మహేందర్, రవి కుమార్, డి ఈ లు రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, ఏ ఈ లు ఫణి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# అంబులెన్స్ సిబ్బంది... అరణ్య రోదన

**1962 అంబులెన్స్ సిబ్బందికి మూడు నెలలుగా అందని వేతనాలు**

**ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్న కుటుంబాలు**

**వేతనాలు విడుదల చేయాలని వేడుకోలు**




భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: అంబులెన్స్ సిబ్బందికి వేతనాలందక వారి పరిస్థితి అరణ్య రోదనగా మారుతుంది. సంచార పశు వైద్య వాహనాల ద్వారా మూగజీవాలకు సేవలందిస్తున్న 1962 అంబులెన్స్ సిబ్బంది గత మూడు నెలలుగా జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం 2017లో పశువులకు వైద్య సేవలందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఒకటి మంజూరు చేసింది. ఒక్కో వాహనంలో వైద్యునితో పాటు మరో ముగ్గురు సిబ్బంది పని చేస్తున్నారు. ఈ సిబ్బంది పశువులకు ఆపద సమయంలో కాల్ అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స, అవసరమైన మందులు అందజేస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. అయినప్పటికీ, జీతాలు క్రమం తప్పకుండా చెల్లించకపోవడంతో సిబ్బంది తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. కుటుంబ పోషణ భారమై, అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. 'మూగజీవాల సేవ కోసం నిరంతరం శ్రమిస్తున్నాము, కానీ జీతాలు లేక కుటుంబాలను పోషించడం కష్టమవుతోంది,' అని ఓ ఉద్యోగి వాపోయాడు. ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని సిబ్బంది కోరారు. అదే విధంగా, తమ సేవలకు తగిన గుర్తింపు, ఆర్థిక స్థిరత్వం కల్పించాలని వారు వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ, ఇంకా ఎటువంటి పరిష్కారం కనిపించడం లేదని సిబ్బంది తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి, సిబ్బంది ఆర్థిక ఇబ్బందులను తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని స్థానిక పశుపాలక సంఘాలు కోరుతున్నాయి. జిల్లా అధికారులు వెంటనే స్పందించి సిబ్బంది వేతనాలు అందించాలని రైతులు కోరుతున్నారు.

# స్టేట్ టీచర్స్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక

కన్నాయిగూడెం, అక్టోబర్ 15(మేజర్ న్యూస్ సూర్య ): కన్నాయిగూడెం మండల కేంద్రంలో బుధవారం రోజున (ఎస్.టి.యు.టీ.ఎస్) స్టేట్ టీచర్స్ యూనియన్ కన్నాయిగూడెం మండల నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. స్టేట్ టీచర్స్ యూనియన్ కన్నాయిగూడెం మండల శాఖ అధ్యక్షులు గా నరిగే రమేష్, ప్రధాన కార్యదర్శిగా కందుకూరీ రాజు, మహిళా అధ్యక్షురాలుగా ఆ. సుమలతదేవి, ఉపాధ్యక్షులు గా చిలుముల ఏలియా లను మండల కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించిన ఏటూరు నాగారం మండల అధ్యక్షులు మంచర్ల టవివీరభద్రం, అసోసియేట్ అధ్యక్షులు అడప రాజేందర్ ఇరువురు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటాలతో







సమస్యల పరిష్కారం సాధించే సంఘం ఎస్టీయు స్టేట్ టీచర్స్ యూనియన్ అని అన్నారు. నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి, ఉపాధ్యాయుల బానిస సంకెళ్ల తెంచి, ఉపాధ్యాయుల హక్కులకై వివిధ రూపాలలో పోరాటాలు చేసిన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ అని, అప్పటినుంచి ఇప్పటివరకు విద్యారంగ,ఉపాధ్యాయుల సర్వీస్ సమస్య ఏదైనా అది ఎస్టీయు చేసిన వివిధ పోరాటాల ఫలితమే అని అన్నారు. ఉపాధ్యాయుల పక్షాన పోరాడే ఎస్టీయూ సంఘాా బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా జిల్లా సోషల్ ఈమీడియా ఇంచార్జ్ ఖి.ఆ నాయుడు, ఎస్టీయూ జిల్లా నాయకులు పోతు రాజశేఖర్, సుమన్ ఎన్నికల ా వ్యవహరించారు. ఉపాధ్యాయులు ఎస్టీయూ సభ్యులు బి.రాజేంద్ర ప్రసాద్, బోగి నరసింహులు, మన్నే రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పాడి పశువులను సంరక్షించుకోవాలి

## ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమల



కాటారం, అక్టోబర్ 15, మేజర్ సూర్య న్యూస్: ప్రతి రైతు పాడి పశువులను సంరక్షించుకోవాలని కాటారం ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల అన్నారు. మండల కేంద్రంలోని గొల్ల వాడ లోనీ పశువులకు, మేకలకు గాలికుంటూ వ్యాధి వాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువులు రైతులకు ప్రధాన జీవన ఆధారాలు అని తెలిపారు. పాడి గేదల వలన రైతులకు ఆదాయం వస్తుంది అని తెలిపారు, గేదలను, మేకలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రైతు పై ఉందని, ఈ సీజనల్ వ్యాధుల బరికాకుండా గాలికుంటు వ్యాక్సిన్ ప్రతి పశువుకు వేయించాలని రైతులకు సూచన చేశారు. గ్రామాలలోకి పశు వైద్యాధికారులు సిబ్బంది వ్యాక్సిన్ వేయడానికి వచ్చినప్పుడు రైతులందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, గడ్డం కొమురయ్య యాదవ్, పయ్యావుల పర్వతాలు యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్,పయ్యావుల నరేష్ యాదవ్, మరుపాక రాజేంద్రప్రసాద్ ,పశు వైద్యాధికారి రమేష్ నాయక్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ అమలుపై నిరసనకు ఎన్సిపిఐ(యు)మద్దతు

ములుగు టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ అమలుపై నిరసనగా అక్టోబర్ 18న జరగనున్న బంద్కు ఎన్సిపిఐ(యు) ములుగు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ బంద్ పిలుపునిచ్చినట్లు పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం ములుగు పట్టణంలోని జంగి లి సుధాకర్ నివాసంలో రాస రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు. బీసీ లను ఓటు బ్యాంకులుగా మాత్రమే చూస్తున్నాయ న్నారు. అగ్రవర్ణ, భూస్వామ్య, బూర్జువా, కార్పొరేట్ కుట్రలతో బీసీలకు ఇన్నేళ్లుగా అన్యాయం జరుగుతోందని తీవ్రంగా విమర్శించా రు. బీసీ సంఘాలు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు 'మేమెంతో – మాకు అంత వాటా అన్న నినాదంతో సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేముల శ్రీనాథ్, కుమార్ స్వామి, అయితే సూరయ్య, విరాల కోటి, జక్కుల ఐలయ్య, బోయిని సాంబయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్15,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధి 6 వార్డులో నక్క సత్తెమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా బుధవారం మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు కొలిపాక వేణు, నక్క కుమార్, శీను, మల్లేష్, గట్టు సురేష్ , ఇల్లందుల రాజు, నీల రాజు, నేపాల్ రాజు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడులు

**తాడిచర్ల అటవీ ప్రాంతంలో పది మంది అరెస్టు**

**రూ 50,500 నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం**



మల్హర్, అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిచెర్ల అటవీ ప్రాంతంలో రహస్యంగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ సిఐ రమేష్, కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ ల సంయుక్త నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు పేకాట స్థావరం పై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 10 మందిని అరెస్ట్ చేసి, రూ. 50,500/– నగదు, 10 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు ను కొయ్యూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ లు హెచ్చరించారు.

# విద్యార్థులకు ఎన్నికల పై అవగాహన



### గణపురం ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న 'మాక్ పోలింగ్ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకే మాక్ పోలింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్



గణపురం,రూరల్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన 'మాక్ పోలింగ్' కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన కలిగించింది.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హేమలత, దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం, నిజమైన ఎన్నికల ప్రక్రియను అనుకరిస్తూ ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు వివిధ పదవుల కోసం నామినేషన్లు దాఖలు చేయగా, వీరిలో ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ ముగ్గురు విద్యార్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించి, పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులంతా ఉత్సాహంగా ఓటింగ్లో పాల్గొన్నారు. ఓటింగ్ ప్రక్రియ, బ్యాలెట్ విధానం, ఓటరు హక్కులు, గోప్యత, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై విద్యార్థులకు వివరణాత్మక అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటర్లు, పోలింగ్ అధికారులు, ఎన్నికల ఏజెంట్ల పాత్రలను పోషిస్తూ, ఎన్నికల వాతావరణాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులలో రాజకీయ స్పృహను, బాధ్యతాయుత ఓటింగ్ పట్ల ఆసక్తిని పెంచుతాయని, భవిష్యత్లో బాధ్యతా యుత ఓటర్లుగా మారేందుకు ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అవగాహన పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దిల్ షాద్, పీడీ సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.





## పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలి

### మండల పశువైద్యాధికారిని డాక్టర్ శృతి



రాయపర్తి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : రైతులు పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని మండల పశువైద్యాధికారిని డాక్టర్ శృతి కోరారు గాలికుంటు వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని మండల పశువైద్యా. దికారిని డాక్టర్ శృతి ఆధ్వర్యంలో పశువులకు గేదెలకు గాలికుంటు నివారణ వ్యాక్సినేషన్ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పశువైద్యాధికారిని డాక్టర్ శృతి మాట్లాడుతూ రైతులు పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు పశువులకు తీసుకోవలసిన జాగ్రత్త గురించి రైతులకు సూచనలు సలహాలు అందించారు ఈ గాలికుంటు నివారణ టీకాలను మండలంలోని అన్ని గ్రామాలలో నెలరోజుల పాటు నిరంతరంగా కొనసాగుతుంది అన్నారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు పశువులకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి వారి యొక్క సూచనలు సలహా మేరకు వైద్యాన్ని చేయించాలన్నారు పశువైద్యాధికారులు మీ గ్రామాల్లోని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని తెలిపారు పశువైద్యాధికారులు అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఆమె వెంట ఆమె వెంట పశువైద్యాధికారుల బృందం ఎల్ ఎస్ ఏ వెంకటయ్య వి ఏ గణేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులకై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్



ములుగు టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య : కార్మిక హక్కులను కాపాడుకోవడం, కనీస వేతనాలను సాధించుకోవడం కోసం ప్రతి కార్మికుడు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. ములుగు మండల ఏఐటీయూసీ మహాసభను బుధవారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మండల అధ్యక్షుడు పెద్దకాసు వినోద్, కార్యదర్శి గుంజ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాల ప్రయోజనాల కోసం నాలుగు కోడ్లు కుదించిందన్నారు. ఇది కార్మిక వర్గాలపై నేరుగా దాడి చేసినట్లేనని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే తీర్పు ఇచ్చినప్పటికీ పాలకులు మాత్రం దానిని అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ధిక్కరణ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే బదులు వాటిని ప్రభుత్వ యాజమాన్యంలో కొనసాగించాలని, కాంట్రాక్టు మరియు అవుట్సోర్సింగ్ విధానాలను రద్దు చేసి ప్రతి కార్మికుడిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించి నేరుగా ప్రభుత్వ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లందరినీ రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. పై డిమాండ్లను సాధించుకోవాలంటే కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు ఒకే తాటిపైకి వచ్చి సమరశీల పోరాటాలు చేయాలని రవీందర్ పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. పెద్దకాసు వినోద్ మండల అధ్యక్షుడిగా, గుంజ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. మొత్తం 22 మంది సభ్యులతో కొత్త మండల కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నరసయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సామల రమ, సిపిఐ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య, ముత్యం కొమురయ్య, వీరన్న, శ్రవణ్, కొత్తపెల్లి శ్రీనివాస్, అజిత, సంధ్య, లలిత, సమత, గుండ్రెడ్డి శ్రీనివాస్, గుండె దీపిక, మల్రాజుల సమ్మయ్య, కమలక్క రమేష్, కుంకర స్వామి, కౌసల్య, శ్రీను, శిరీష, ప్రవీణ్, శ్రీకాంత్, జంపాల శ్రీనివాస్, ఎండి రంజాన్, నవలోక రజిత, లావుడే రాములు, కనక లక్ష్మి, ఆసరి లక్ష్మి, రాజకుమారి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు



ములుగు టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య : సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసిపిటేషన్) పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఉద్యోగి శిక్షణ పొంది ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి.గోపాల్ రావు సూచించారు. ములుగులోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య ఆరోగ్య సిబ్బందికి సీపీఆర్ పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఉద్యోగి సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలని, మనిషి మానసిక ఒత్తిడికి గురడవడం, గుండె జబ్బుల ద్వారా మెదడుకు రక్తప్రసరణ ఆగిపోయి గుండెకొట్టుకోవడం ఆగిపోతుందని



పేర్కొన్నారు. ఆ సందర్భంలో సీపీఆర్ ప్రక్రియ చేయాలని, దీని ద్వారా గుండె కొట్టుకోవడంతోపాటు ప్రాణాలు కాపా డుట, గాయాలు తీవ్రతరం కాకుండా నిరోధించడం, కోలుకోవడానికి సహ యాపడటం, అపస్మారక స్థితి నుంచి రక్షించడం తదితర అంశాల్లో ఉపయోగ పడుతుం దన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పీహెచ్సీ వైద్యాధికారులు, సూపర్ వైజర్లు పర్యవేక్షించాలని, వారంలో ఒకసారి కేంద్రాల వారిగా సమీక్షించుకోవాలన్నారు. జాతీయ టీబీ నియంత్రణ కార్యక్రమంలో నోటిఫికేషన్ వందవాతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ చంద్రకాంత్, పవన్ కుమార్, శ్రీకాంత్, రణధీర్, డెమో సంపత్, ఏఎంఓ దుర్గారావు, మానిటరింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి, సురేష్ బాబు, భూపాల్ రెడ్డి, ఆర్బిఎస్ కే ప్రోగ్రాం అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సకాలంలో వ్యాక్సిన్లు ఇప్పించాలి

నెక్కొండ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): పశువులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు సకాలంలో తగిన వ్యాక్సిన్లు ఇప్పించాలని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పశు వైద్యాధికారి మమత కోరారు. వ్యవసాయానికి అనుబంధంగా పశుపోషణ చేపడితే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. నెక్కొండ మండలం,





ముదిగొండలో బుధవారం నిర్దేశిత షెడ్యూలు లో భాగంగా పశువులకు పుట్ అండ్ మౌత్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి ప్రారంభించగా పశువైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీ పై మొక్కజొన్న విత్తనాలు

## ఎన్.ఎస్.సి సి.టి 4260 హైబ్రిడ్ రకం తో అధిక దిగుబడులు

### ఏవో - హరిప్రసాద్ బాబు



గీసుగొండ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య)జాతీయ ఆహార 7భద్రత,పోషకాహార మిషన్ (ఎన్ఎన్ఎఫ్ ఎస్ఎన్ ఎం) పథకం క్రింద మొత్తం 14 క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలు సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉన్నాయని గీసుగొండ మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ బాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ సీడ్ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న ఈ ఎన్.ఎస్.సి సి.టి 4260 అనే హైబ్రిడ్ మొక్కజొన్న రకం విత్తనాలు కొనయమాకుల రైతు వేదికలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.115-120 రోజుల్లో పంట వస్తుందని,అన్ని సీజన్ల లో ఈ రకాన్ని విత్తుకోవచ్చన్నారు. ఎకరానికి 35-40 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని,4 కి.గ్రా.ప్యాకింగ్ సైజుతో అందుబాటులో వున్న ఈ రకం ఎన్నో తెగుళ్లను తట్టుకొని చాలా అనుకూలతలను కలిగ,అధిక దిగుబడులను ఇస్తుందని పేర్కొన్నారు.ఆసక్తిగల రైతులు ఆధార్ కార్డు,పట్టాదారు పాస్బుక్,ఫోన్ నెంబర్ తో వెంటనే వారి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

# జేడి మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ల్యాద శ్యామ్ రావు



జెడి మల్లంపల్లి, అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య): జెడి మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా లాద శ్యాం రావు ఎంపికయ్యారు. ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ జేడీ మల్లంపల్లిలో మండల పార్టీ నూతన అధ్యక్ష పదవికి పలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురు ఆసక్తి చూపగా నూతన అధ్యక్షుడిగా ల్యాద శ్యామ్ రావుని నియమించడం జరిగినది. కాగా నాపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షునిగా ఎంపిక చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కి శ్యామ్ రావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాడ పాడుకుంటానని అందరి సమస్యలను నా సమస్య గా పరిష్కరిస్తానని అన్నారు. నూతన మండలం అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులకు సీనియర్ నాయకులకు కాంగ్రెస్ కార్యకర్తలకు అందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు, ప్రోటీన్స్, విటమిన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి

## ములుగు ప్రాజెక్టు, సీడీపీఓ కె. శిరీష

ములుగు క్రైమ్,అక్టోబర్ 15 :(మేజర్ న్యూస్ సూర్య ): పోషణ మాసం సందర్భంగా ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలో ని జంగాలపల్లి సెక్టార్ లోని రాంనగర్ తండా అంగన్వాడీ కేంద్రం, వెంకటాపూర్ సెక్టార్ లోని పోర్కపల్లి అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ములుగు ప్రాజెక్టు, సీడీపీఓ కె. శిరీష హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మాసం లో జరుగుతున్న వివిధ కార్యక్రమాల పై అవగాహన కల్పిచడం జరిగింది. గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు,చిన్న పిల్లలు ప్రోటీన్స్, విటమిన్ల లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు.కిషోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించి ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను సమృద్ధి గా తీసుకోవాలని తెలిపారు, స్త్రీల రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. సరైన పోషక ఆహారము తీసుకోవడం, స్థానికంగా లభించే ఆకుకూరలు, పండ్లు కూరగాయలు, చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా, మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారము తీసుకోవాలన్నారు. రుతుక్రమ సమయంలో తగినంత విశ్రాంతి, పోషకాహారము తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైసర్లు టీ. అనంతలక్ష్మి, జీ. రమాదేవి, కళావతి




పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ వెంకట్ రాజు. అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ, బాలింతలు కిశోర బాలికలు పిల్లలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల , అక్టోబర్ 15, మేజర్ న్యూస్ సూర్య: పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసం నందు 17 వ డివిజన్ పరిధిలోని అర్హులైన 43 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ప్రలోభాలకు, పైరవీలకి తావు ఉండదు అని అన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు .ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# ఇసుక క్వారీల వద్ద టీఎస్ ఎండిసి అక్రమ వసూళ్లపై విచారణ జరపాలి

## కలెక్టర్ ఎస్పీలకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య:ఇసుక క్వారీల వద్ద టీఎస్ ఎండిసి అక్రమ వసూళ్లపై విచారణ జరపాలని బుధవారం కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరె లకు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. భారతీయ జనాతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి ఆదేశాలతో జయశంకర్ జిల్లా లోని ఇసుక క్వారీ ల వద్ద ఇసుక లోడింగ్ కీ వెళ్లిన లారీల వద్ద అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని. టీఎస్ ఎంబీసీ వారు 14 టైర్ల లారీ కీ 32 టన్నులకు డబ్బులు తీసుకోని లోడింగ్ దగ్గర మాత్రం 30 టన్నులు మాత్రమే ఇసుక నింపుతున్నారనీ దీంతో నేరుగా వినియోగ దారుని మీద సుమారుగా ఒక్క లారీ కీ పది వేళ రూపాయలు అధిక భారం పడుతుందని వినతిలో పేర్కొన్నారు.అలాగే గత ప్రభుత్వం జయశంకర్ జిల్లా ను స్థానిక జిల్లాగా గుర్తించి మధ్యాహ్నం మూడు గంటల సమయంలో స్పెషల్ అలాట్మెంట్ చేసేది కానీ ఇప్పటి ప్రభుత్వం స్థానికతను తుంగలో తొక్కి స్థానిక వినియోగదారుల మీద స్థానిక లారీ ఓనర్ల మీద ఉక్కు పాదం మోపుతుందని పై అంశాలపై టీజీఎండిసి ఎండీ తో చర్చించి వినియోగదారులపై అధిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలి వినతి పత్రంలో తెలిపారు. వెంటనే స్పందించిన కలెక్టర్ విచారణ జరపాలని జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిజెపి గణపురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు జిల్లా కోశాధికారి ఎర్రబెల్లి భాస్కర్ రావు జిల్లా నాయకులు దుగ్గిశెట్టి పున్నం చందర్ మండల ఉపాధ్యక్షులు డాకూరి కృష్ణారెడ్డి మండల కోశాధికారి వడ్డెం రాజశేఖర్ రేపాక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాల్లోనే పోషక విలువలు: సిడిపిఓ రాధిక

## కెజిబివి పాఠశాలలో ఘనంగా పోషన్ మహోత్సవం

మల్హార్,అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : చిరుధాన్యాలతో పోషక విలువలు పెరుగుతాయని సిడిపిఓ రాధిక అన్నారు. చిరు ధాన్యాల వల్ల శక్తితోపాటు రోగ నిరోధకశక్తి పెరుగుతుందని సిడిపిఓ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని దుబ్బపేట కెజీబీవి బాలికల పాఠశాలలో మండల్ లెవల్ పోషన్ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల పోషక ఆహారాలైన చిరు ధాన్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గర్భిణీలకు సిమంతం, పిల్లలకు అన్న ప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, కెజీబీవి ఎస్ఓ గంగా భవాని, గంగారాం సెక్టార్ డిఓ వీణా, ఎన్జీవో సమ్మయ్య, పోషన్ అభియాన్ స్వప్న, ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్, ఆయాలు, ఆశ వర్కర్లు, గర్భిణులు, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# ఆర్థిక సహాయం అందజేసిన తుడుందెబ్బ నాయకులు

తాడ్వాయి అక్టోబర్ 15మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కామారం గ్రామానికి చెందిన చర్ప అన సూర్య (అంగన్వాడి ఆయా)అనారోగ్య కారణము వలన చనిపోవడంతో ఆదివాసీ విద్యార్థి సంఘంలో పని చేస్తున్న ఆమె కొడుకు చర్ప రవి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఆదివాసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో50 కేజీల బియ్యం, నూనె క్యాన్ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి,తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పాయం కోటి, మండల అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్,ఇర్ప ప్రవీణ్,ధనుసరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం పెరుగుతుంది



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్15,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిటైర్డు పాలిటెక్నీక్ లెక్షరర్,రచయిత, అనువాదకుడు,ప్రకృతి ఫోటోగ్రఫీ నిష్ణాతులు చింతకుంట్ల సంపత్ రెడ్డి దాదాపు 10 వేల విలువగల 180 పుస్తకాలను పాఠశాల గ్రంధాలయానికి బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మలి విడత గ్రంథాలయ ఉద్యమం నడుస్తుందని పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం,నైతిక విలువలు పెంపొందుతాయని అన్నారు.అందుకే తను చదువుకున్న పాఠశాలకు ఈ పుస్తకాలు అందజేయడం జరిగిందని జరిగిందన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్ మాట్లాడుతూ పుస్తకాలు మంచి స్నేహితులని విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా సంపత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్,ఫకీర్ దాస్,శ్రీనికాంత్, జి.రవి,ఇ.రమేష్ ,టి.లక్ష్మీప్రసాద్ ,కె. రవి,రజని,సురేఖ, శ్రీదేవి, నళిని, ఉమారాణి, యాదగిరి,ఎండి సర్వర్ పాషా,జ్యోతి,జానకి,సీఆర్పీ వెంకటేశ్వర్లు,శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ మేనేజర్ లుగా ఎంపికైన వారికి విధుల కేటాయింపు



భూపాలపల్లి,టౌన్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల జరిగిన అండర్ మేనేజర్ (ఇంటర్నల్) పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించి, భూపాలపల్లి ఏరియా ఉద్యోగులకు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తన ఛాంబర్ లో ఉద్యోగులకు వారికి కేటాయించిన బుధవారం గనుల పోస్టింగ్ ఉత్తర్వులు అంధచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి అండర్ మేనేజర్ గా సెలెక్ట్ అయిన మీరు సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని వారు కోరారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గుప్త నిధుల పేరుతో మోసం

**- కిలోల కొద్ది బంగారం ఇస్తానని మహిళల నుండి రూ 45 లక్షలు కాజేసిన కిలేడి**
**- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

పాలకుర్తి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : తన ఇంట్లో లంక బిందెలు ఉన్నాయని దానిలోని బంగారం తక్కువ ధరకే ఇస్తానంటూ స్థానికులను బురిడీ కొట్టించి లక్షల కాజేసిన ఘటన పాలకుర్తి మండలంలోని గూడూరు లో జరిగింది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గురు గ్రామానికి చెందిన సింగపురం గౌరమ్మ అనే మహిళ ఇటీవలే గ్రామంలో కొత్త ఇల్లు నిర్మించుకుంది. ఇంటి నిర్మాణానికి పెద్ద మొత్తంలో ఖర్చు గాక తమ ఇంట్లో లంకె బిందెలు ఉన్నాయని నమ్మించి అమాయకుల నుండి డబ్బులు వసూలు చేయాలని పథకం పన్నింది. అదే క్రమంలో గ్రామానికి చెందిన మంద రజిత కొండపర్తి గౌతమి లను తన మాస్టర్ ప్లాన్ ఎంచుకుంది వారిని తో కలిసి కొత్తగా నిర్మించుకున్న ఇంటిలో లంకె బిందెలు దొరికాయని దానిలో పెద్ద మొత్తంలో బంగారం దొరికిందని తెలిపింది. మీరు ఆప్తులు కాబట్టి మార్కెట్లో ఉన్న ధర కంటే తక్కువ ధరకు బంగారం ఇస్తానని మీ అదృష్టం మారుస్తానని ఇరువురి మహిళలు నమ్మబలికింది బంగారంపై ఆశతో అమాయక మహిళలు అందిన కాడల అప్పులు చేసి రూపాయలు 45 లక్షలను గౌరమ్మకు ముట్టచెప్పారు. మంద రజిత 20 లక్షలు కొండపర్తి గౌతమి నుంచి గౌరమ్మ 25 లక్షలు కాజేసింది డబ్బులు ఇచ్చిన తర్వాత బంగారం కోసం మూడు నెలల నుంచి నిత్యం అడుగుతుంటే దాటవేసే సమాధానాలు చెప్తూ కాలం వెళ్ళదీసింది ఏదో ఒకటి చెబుతూ వెళ్లబుచ్చుతుంది. దీంతో మోసపోయామని భావించిన మహిళ మంద రజిత మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. తమకు జరిగిన అన్యాయ పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాగా గౌరమ్మపై గతంలోనూ స్థానిక పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్నాయని తెలిసింది.



# టీచర్లు తనిఖీలు చేస్తే పాఠాలు చెప్పేది ఎవరు?

**- ఉపాధ్యాయులకు పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత అప్పగించే ఉత్తర్వులు నిలిపివేయాలి**
**- టి.పి.టి.ఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్**



పాలకుర్తి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరికాని ఇది విద్యారంగ తిరోగమన చర్య అని టి.పి.టి.ఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది విద్యారంగ సంక్షోభానికి దారితీస్తుంది. కావున వెంటనే ఈ ఉత్తర్వులను విరమించాలి. రాష్ట్రంలో ఉన్న 24వేల 146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాల అనుభవం ఉన్న సుమారు 1473 మంది ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి, ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం పొడవునా వారిని తనిఖీ బాధ్యతలలో ఉంచడం వల్ల వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలలో బోధన కుంటుపడుతుంది. ఫలితంగా విద్యా ప్రమాణాలు పడిపోతాయి. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన నిర్ణయం. కామన్ సర్వీస్ రూల్ సమస్య పరిష్కరించి, పూర్తిస్థాయి మండల విద్యాధికారులను, డిప్యూటీ విద్యాశాఖ అధికారులను, జిల్లా విద్యాశాఖ అధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలి. తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఇప్పటికే వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలు, రిపోర్టుల కారణంగా పాఠశాలల్లో విద్యాబోధన సాఫీగా జరిగే పరిస్థితి లేకపోవడమే కాకుండా వందలాదిమంది ఉపాధ్యాయులు జిల్లా విద్యా కార్యాలయాల్లో, మండల వనరుల కేంద్రాలలో, సమగ్ర శిక్ష అభియాన్ లో వివిధ స్థాయి అధికారులుగా పనిచేస్తూ విద్యా బోధనకు దూరమయ్యారు. ఇటీవల నిర్వహించిన ప్రమోషన్ల వల్ల పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ ఖాళీలు ఉండడం వల్ల, బోధన స్తంభించిపోతున్నది.. కావున పాఠశాలల తనిఖీలకు ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ కమిటీలను వెంటనే రద్దు చేయాలి. డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆకుకూరలు, పండ్లలో అనేక పోషక విలువలు

**- సూపర్వైజర్ సరళ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం**



కొడకండ్ల,అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలంలోనిగుమ్ములబండ తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్నిబుదవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సరళ మాట్లాడుతూ స్థానికంగా లభించే తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని వాటిలో అనేక పోషక విలువలు ఉంటాయని అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలలో రక్తహీనత రాకుండా బలమైన పోషకాహారాన్ని తీసుకొని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మహిళలకు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని వెల్లడించారు. కిషోర్ బాలికలు ఇంట్లో తయారుచేసిన పల్లి లడ్డు నువ్వుల లడ్డు అటుకులు బెల్లం తీసుకోవడం వల్ల ఐరన్ క్యాల్షియం అందుతుందని దీనివల్ల రక్తహీనత రాకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ వాష్ గూర్చి అవగాహన కలిగించారు. ర్యాలీ ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ లోని అందరూ అంగన్వాడి టీచర్లు ఆయాలు కిశోర బాలికలు గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



లింగాలఘణపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సిద్దిని నాంచాలమ్మ ఇటివలే అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా (75) కేజీల బియ్యాన్ని అందించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ దళితరత్న డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య,వీరితో పాటు గ్రామశాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్,ఓబిసి సభ్యులు జోగురాజు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పన్నీర్ ఆరున్, పార్టీ సీనియర్ నాయకులు నోముల వీరన్న,గుగ్గిళ్ళ కొమరయ్య,గుగ్గిళ్ళ రామచంద్ర, సముద్రాల మల్లయ్య, సముద్రాల అబ్బయ్య, సులుగూరి ఐలయ్య, గుగ్గిళ్ళ అబ్బ సాయిలు, సముద్రాల సంత్, గుగ్గిళ్ళ అబ్బ సాయిలు,గుగ్గిల రాజు,జనగాం నరసింహులు, ఆవుల హరీష్, గుగ్గిళ్ళ మధు, నేలపోగుల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ తల్లి మృతి

**- పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**



లింగాలఘణపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపురం మండలం నాగరం గ్రామ మాజీ సర్పంచ్ గొరిగే మధర్ గారి తల్లి గొరిగే చంద్రమ్మ గారి మరణం పాట్ల చింతిస్తూ పూల మాల వేసి నివాళులు అర్పించిన వారిలో,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు శ్రీ దుంబాల భాస్కర్ రెడ్డి, చౌదరి పల్లి శేఖర్, సానికే మధు, నగరం గ్రామ శాఖ అధ్యక్షులు గొరిగే అనిల్, కౌడా ఆంజనేయులు, బెజడి మల్లయ్య, ఆలేటి మోహన్ రెడ్డి, బొట్ల అంజయ్య, రాజు, నరేష్,శాడా రమేష్, మోటికే శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



పాలకుర్తి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలంలో ఎల్లరాయిని తొర్రూర్, తీగారం గ్రామాల్లో ఐ కె పి మరియు సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామంలోని రైతులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘన స్వాగతం పలికారు. రైతులు పండించిన పంటపై తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, "రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం చే ప్రతి రైతు కుటుంబానికి మద్దతు లభిస్తోంది అని పేర్కొన్నారు. గ్రామ రైతులు మరియు నాయకులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి నాగలి బహూకరించి, రైతు పక్షపాతి గా కాంగ్రెస్ ప్రభుత్వం పేరు గడిస్తున్నదని కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఐ కె పి మరియు సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు న్యాయమైన మద్దతు ధర అందుతుంది. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను విక్రయించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ధైర్యంగా ముందుకు సాగాలి, రైతు కష్టానికి విలువ ఇవ్వడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం, అని తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయ రంగానికి బంగారు యుగం మొదలైంది. రైతుల శ్రమ ఫలించే రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందాం,ఈ కొనుగోలు కేంద్రాల్లో ఎ గ్రేడ్ వరికి క్వింటాల్‌కు 2389, అలాగే సాధారణ రకం (సీగ్రేడ్) వరికి 2369 చొప్పున చెల్లింపు జరగనున్నదని వివరించారు. రైతులు ఎలాంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే సూచించారు. పంట సేకరణలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రైతుకూ సమయానికి చెల్లింపులు జరిగేలా వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఈ సీజన్‌లో రైతులు పంట నాణ్యతపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, ఓబిసి రాష్ట్ర నాయకుడు పులి గణేష్, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ వీరమనేని యాకాంతరావు, జడ్పీ మాజీ కోఆప్షన్ ఎండి మదర్, గోనె దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, బైకాని ఐలేష్ యాదవ్, పెనుగొండ రమేష్, గోనె మహేందర్ రెడ్డి, మొగుళ్ల కుమార్, తొర్రూర్ దేవస్థాన చైర్మన్ గోనె మహేందర్ రెడ్డి, బండిపెల్లి మణెమ్మ, గోనే కార్తీక్ రెడ్డి, చిలువేరు బాలరాజు, లోనే శ్రీనివాస్,లోంక శ్రీనివాస్ పులి భాస్కర్ సహకార సంఘం డైరెక్టర్లు,వ్యవసాయ శాఖ అధికారులు,రెవెన్యూ అధికారులు,గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే

### - మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు





కొడకండ్ల అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని కొడకండ్ల గ్రామాల్లో ఇందిరా కాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. రైతులు పండించిన పంటను పరిశీలించి, కొనుగోలు కేంద్రాల సదుపాయాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలి. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదు, అని కఠిన హెచ్చరిక జారీ చేశారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయి. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సహకార సంఘం అధ్యక్షులు, వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు, ఐకెపి ప్రతినిధులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కేసముద్రం,అక్టోబర్ 15: కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి, "మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా"గా పేరుపొందిన దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యకాంతం గౌడ్ మాట్లాడుతూ "డాక్టర్ అబ్దుల్ కలాం జీవితమే ఓ ప్రేరణ, సాధారణ కుటుంబంలో పుట్టి, కఠిన శ్రమతో దేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలు అందించారని,విద్యార్థులు ఆయనలా పెద్ద కలలు కనాలి, వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయాలని, కలాం చెప్పిన ' కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయండి' అనే వాక్యాన్ని జీవితమంతా మంత్రంలా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాసే చర్యలను ప్రతిఘటించి పోరాడాలి

### మండల అధ్యక్షుడు కారం రవి
### ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ మండలకమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నెల్లికుదురు అక్టోబర్15 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే చర్యలను హమాలీలు ప్రతిఘటించి, హమాలీల హక్కుల కోసం పోరాడాలనినూతనఆల్ హమాలీవర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కారం రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మండల అధ్యక్షుడు రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలోఆల్ హమాలీల వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్ హాజరైమాట్లాడుతూఅనేక దశాబ్దాలుగాహమాలి వర్కర్ల కోసంసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనినేటికీ అనేక పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వ సమయంలో ప్రస్తుత ప్రభుత్వంసంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీఇవ్వడం జరిగిందని, కానీ ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు గడిచిన కలగానే మిగిలిపోయిందని అన్నారు.నేడు దేశంలో ఎగుమతులుదిగుమతులు కీలకపాత్ర పోషిస్తూ దేశ సంపదలో భాగంగా పనిచేస్తున్న హమాలీల పరిస్థితిమాత్రం చాకిరి తప్పమిగిలేది ఏమీ లేదని వాపోయారు.హమాలీల హక్కుల కోసంకార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ హమాలీల వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు కాంపాటి ప్రసాద్,కార్యదర్శిగా మద్ది కృష్ణమూర్తి, కోశాధికారులుగా రత్నపువీరభద్రం, గుర్రాల శ్రీను,ఈసంపల్లి ఐలేష్ను ఎన్నుకున్నారు.



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మురళీ నాయక్
- నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





కేసముద్రం,అక్టోబర్ 15: గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.కేసముద్రం మండలం,వెంకటగిరి గ్రామంలో ఎన్ఆర్ఆజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నాణ్యతతో నిర్మించి,త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,తహసీల్దార్ జి. వివేక్ , ఎంపీడీవో క్రాంతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, మాజీ సర్పంచ్ మంగ యాకన్న, వెంకట్రావు, రాంపల్లి వెంకన్న, దుండి మధుకర్, లింగాల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, గుగులోత్ శ్రీను, మల్లయ్య, అయిత సారయ్య, గాదె శ్రీనివాస్,పంచాయతీరాజ్ ఏఈ, కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# మహా గర్జనను విజయవంతం చేయాలని పిలుపు

- చలో ఇందిరా పార్క్ కార్మిక హక్కుల మహాగర్జన కరపత్రం ఆవిష్కరణ
- టీకేఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పడమటింటి ఏసుపాదం



దేవరుప్పుల అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం కొనసాగుతుందని తెలంగాణ కార్మిక సమాఖ్య (టీకేఎస్) రాష్ట్ర కార్యదర్శి, జనగామ జిల్లా ఇన్చార్జి పడమటింటి ఏసుపాదం అన్నారు. టీకేఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కలకోటి రామన్న, రాష్ట్ర అధ్యక్షురాలు చిలుముల్ల సుజాత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి ఆదేశాల మేరకు బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి చలో ఇందిరా పార్క్ కార్మికుల మహా గర్జన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఏసుపాదం మాట్లాడుతూ నవంబర్ 27న హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే కార్మిక హక్కుల మహాగర్జన కార్యక్రమంలో కార్మిక సోదరులందరూ పాల్గొనాలన్నారు. కార్మికులంతా ఒక రోజు పనిచేయకుంటే దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుందని, దీనిని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణను బంగారు తెలంగాణ కావాలంటే అన్ని ప్రభుత్వ శాఖలో ఉన్న ఉద్యోగాలను వెంటనే బర్తీ చేయాలిని అప్పుడు మాత్రమే తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగం ఫలిస్తుందని, ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో తెలియపర్చి భర్తి చేయాలని టీకేఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. కాంట్రాక్టర్, బిల్డర్స్ దగ్గర పని చేసే కూలిలకు అలాగే రోడ్లపై పండ్లు, కూరగాయలు, పూలు అమ్ముకునే చిరు వ్యాపారులను గుర్తించాలని వారికి లేబర్ కార్డు ఇప్పించి వారికి. ఈఎస్ఐ, పిఎఫ్ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఓ నా సంఘటిత – అసంఘటిత కార్మికులారా! ఒక్కటి గుర్తుంచుకోండి అడగనిది అమ్మయిన అన్నం పెట్టదు అనే భాగంగా ఈ ప్రభుత్వాలను అడగకుండా మన హక్కులను సాధించుకోలేం. కావున మన హక్కుల్ని పోరాడి సాధించుకుందామని అన్నారు. కార్మిక హక్కుల మహాగర్జన సభను అసంఘటిత, సంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీకేఎస్ వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు అల్వాల వెంకన్న నాయకులు చింత యాదగిరి భాషిపాక ఐలయ్య జోగు సుదర్శన్ చింత పరశురాములు గువ్వల దావీద్ భాషిపాక కుమార్ చింత బిక్షపతి జోగు మధు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల భర్తీ

– జిల్లా వైద్యాధికారి భూక్య రవి రాథోడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య) : వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల భర్తీ చేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించేందుకు ఎం ఎల్ హెచ్ పీ, ఎం హెచ్ ఎన్ స్టాఫ్ నర్స్, ఎన్ సీ డి స్టాఫ్ నర్స్ పోస్టులను రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం తుది జాబితా లో ఎంపిక కాబడిన అభ్యర్ధులకు జిల్లా కార్యాలయంలో బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించి, ఎం ఎల్ హెచ్ ఎన్ లను ముగ్గురిని,ఎస్ సీ డి స్టాఫ్ నర్సులు 8 మందిని, ఎన్ సీ డి స్టాఫ్ నర్స్ ఇద్దరికి, పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చినట్లు డిఎంహెచ్వో భూక్యా రవి రాథోడ్ తెలిపారు.

## నూతన రజక వృత్తి దారుల సంఘం ఎన్నిక



పాలకుర్తి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరు మదార్ పాల్గొని మాట్లాడుతూ మన సంఘం అవతరించి 25 సంవత్సరాలు పూర్తిగా వస్తున్న సందర్భంగా ప్రతి గ్రామ మండలాలలో మన సంఘం జెండా ఎగిరేగాల్సిందిగా కోరుతూ రజకులకు 10 లక్షల వ్యక్తిగత రుణాలుఇవ్వాలని 50 సంవత్సరాల నిండిన ప్రతి రజకునికి పెన్షన్ ఇవ్వాలని రెండో విడత ఇందిరమ్మ ఇండ్లలో రజకులకు ముఖ్య ప్రార్ధన కల్పించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య పాల్గొనగా వారి ఆధ్వర్యంలో గూడూరు గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గూడూరు గ్రామ నూతన గౌరవ అధ్యక్షుడు గా లోంక ఐలయ్య అధ్యక్షుడి గా లోంక రజాక్ ఉపాధ్యక్షుడి గా లోంక మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గా అంజయ్య, కోశాధికారిగా జ్యోతి యాదగిరి, సహాయ దర్శిగా లోంక ఉప్పలయ్య, లోంక రాజలింగం, సలహా సభ్యులుగా లోంక పెద్ద కొమురయ్య, మామిడాల సోమయ్య, జ్యోతి వెంకటయ్య, జ్యోతి సాయి ఉన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం 94వ జయంతి



గూడూరు అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని బేతంచర్ల జిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోయబోయిన వెంకన్న మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారు 15 అక్టోబర్ 1931 సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో జన్మించాడని ఈయన తండ్రి జైనులబద్దీన్ తల్లి ఆసియమ్మ అబ్దుల్ కలాం ఒక పేద కుటుంబంలో జన్మించడం వలన చిన్న వయసులోని పని చేయడం ప్రారంభించాడని. 1997 సంవత్సరంలో భారతరత్న పురస్కారాలు పొందాడు 40 విశ్వవిద్యాలయం నుండి ఏడు గౌరవ డాక్టర్ రేట్లు పొందాడు భారత ప్రభుత్వం 1981 సంవత్సరంలో పద్మభూషణ్ 1997లో భారతదేశపు అత్యున్నత పౌర గౌరవ భారతరత్నను పొందాడని 11వ రాష్ట్రపతి కలాంను మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలుస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రేగ సాంబయ్య అంగన్వాడి ఆయా కొట్టెం పూలమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ పోషణ మాసం

**- సామూహిక సీమంతాలు**

**- కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**







ఆత్మకూరు అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, మరియు చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. ఒక కుటుంబం, గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్, గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి, తాహసిల్దారు యన్. జగన్ మోహన్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యమ్. శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. కె. స్పందన, ఏఎంసీ చైర్మన్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కక్కర్ల రాజు, మార్క రజనీకర్, సమన్వయ సభ్యులు ముద్దం సాంబయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఉమా, సునీత, పద్మావతి, పుణ్యవతి, నజీమా పర్వీన్ ,శ్రీదేవి ,రోజా రాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బిక్షపతి ,అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత టీకాలు

పాలకుర్తి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయడం జరిగినది. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా పశువులకు టీకాలు వేయించుకోవాలని సందర్భంగా వారు రైతులకు సూచించారు. పశువులు ఎలాంటి వ్యాధుల బారినైనా పడి ఉంటే పశు వైద్యశాలకు తీసుకువచ్చి చికిత్స చేయించుకోవాలని రైతులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు తమ పశువులకు గాలికుంటు రోగ నిరోధక టీకాలు వేయించారు. పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ రెడ్డి తో వారి సిబ్బంది మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కారోబార్‌ను విధుల్లోకి తీసుకోవద్దని ఎంపీడీవోకు ఫిర్యాదు



నర్సింహులపేట అక్టోబర్ 15 సూర్యా మేజర్ న్యూస్.మండలం నరసింహ పురం బంజర గ్రామపంచాయితీకి చెందిన కారోబార్ రామన్నబోయిన వెంకన్న సెప్టెంబర్1,2022న మా గ్రామానికి చెందిన నకిలీ బినామీలతో ఇన్సూరెన్స్ లు (నర్సింహులపేట ఎస్బిఐ బ్రాంచ్) నందు గ్రామ కార్యదరి సంతాకాన్ని ఫోర్జరి చేసిన దానిపై వివిధ పత్రికలలో వరుస కథనాలు రావడం జరిగింది. దీనిపై గ్రామస్తులు అందరం కలిసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినాము. 9 సెప్టెంబర్ 2025న మా గ్రామానికి చెందిన కారోబార్ ( ఎం పి డబ్ల్యూ ) రావన్నబోయిన వెంకన్నను ఎంపీడీవో సమక్షంలో గ్రామసభ నిర్వహించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కారోబార్ ను గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి విధుల నుంచి తొలగించారు. తొలగించిన నాటి నుండి నేటి వరకు మా గ్రామంలో ఎలాంటి సమస్యలు లేవు. బుధవారం అతని విధులకు తీసుకోవద్దని నరసింహపురం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మరలా తిరిగి విధుల్లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఎట్టి పరిస్థితుల్లో కారోబార్ గా విధుల్లోకి తీసుకోకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గంగరబోయిన శ్రీను, నీలం ధనుంజయ్య, గుగులోతు బాబురావు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కట్లపాపారావు, కట్ల నర్సయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మారపంగు వీరన్న, కాంగ్రెస్, మరియు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పడిశాల పరిషయ్య, గుగులోతు రవీందర్, పాపా నాయక్, కట్ల నవీన్, కట్ల రవి, సుమారు గ్రామానికి చెందిన 20 మంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల కెనాల్ టెండర్లలో లాలూచీ..!

**- కాంట్రాక్టర్ తో అధికారుల మిలాఖత్**



భీమదేవరపల్లి, అక్టోబర్ 15(మేజర్ న్యూస్ సూర్య): దేవాదుల నీటి సరఫరా విభాగంలో టెండర్ ప్రక్రియపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల భీమదేవరపల్లి మండలంలోని విశ్వనాథ కాలనీలో కురిసిన వర్షాల కారణంగా ధ్వంసమైన దేవాదుల నార్త్ కెనాల్ మరమ్మత్తు పనులకై చేపట్టిన టెండర్‌లో అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. కాలువ మరమ్మత్తు పనులకు సంబంధించిన టెండర్లు ఓపెన్ ప్రక్రియలో నిర్వహించకపోవడం, స్థానికులకు అవకాశం ఇవ్వకుండా అధికారుల సన్నిహితులకే కాంట్రాక్ట్‌లు కట్టబెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ టెండర్‌ను హుజురాబాద్‌కు చెందిన ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించడంలో దేవాదుల ఏఈ అరవింద్ కీలక పాత్ర పోషించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉన్నత ధరల కోట్స్ స్వీకరించడం, నిబంధనలు పాటించకపోవడం, దేవాదుల ఏఈ, కాంట్రాక్టర్‌తో మిలాఖత్ అయ్యాడనే విమర్శలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. హనుమకొండ జిల్లాలోని పనులు, కరీంనగర్ జిల్లాకు చెందిన కాంట్రాక్టర్‌కు అప్పగించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాల్సిన సమయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమయిందని రైతులు మండిపడుతున్నారు. టెండర్ ప్రక్రియపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పీఆర్సీ వెంటనే ప్రకటించాలి

**- టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి**



భీమదేవరపల్లి, అక్టోబర్ 15(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి, ముల్కనూర్, ముత్తారం, కొత్తకొండ, గట్లనర్సింగాపూర్, మల్లారం, ముస్తాఫాపూర్ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశమై ఆయన మాట్లాడారు. గత పీఆర్సీ కాలం పూర్తయి రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం ఇప్పటివరకు కొత్త పీఆర్సీపై నిర్ణయం తీసుకోకపోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతినెల రూ.700 కోట్ల చొప్పున నిధులను విడుదల చేసి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను ఇతర పనులకు తిప్పడం సరైంది కాదని, వారిని క్రమబద్ధీకరించి టైం స్కేల్ వర్తింపజేయాలని సూచించారు. అలాగే 317 జీవో కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు తాత్కాలిక బదిలీలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, లక్ష్మయ్య, ప్రతాప్, అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకుల అరెస్టు శోచనీయం

**- ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్**



కేసముద్రం, అక్టోబర్ 15: హైదరాబాద్‌లో జరగబోయే ఐఎఫ్టియు అనుబంధ భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర ధర్నాకు వెళ్తున్న ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం ,భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి పులిగిల్ల బాలమల్లును పోలీసులు అరెస్టు చేయడాన్ని ఐఎఫ్టియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి శివారావు శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్టబద్ధంగా అనుమతి తీసుకుని ధర్నాకు వెళుతుంటే వెళ్లకుండా అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రశ్నించే గొంతుకలను నొక్కివేయడమే అవుతుందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని బహిర్గతం చేస్తుందని,ఈ చర్యను వెంటనే వెనక్కి తీసుకోవాలని,కార్మికులపై జరిగే దమన చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐఎఫ్టియు బలమైన ఉద్యమం చేపడుతుందని శ్రీధర్ స్పష్టం చేశారు.

# బొట్ల రాకేష్ ఆశయాలను కొనసాగిద్దాం



ఆత్మకూరు అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల పది రోజుల క్రితం ఆత్మకూరు మండలం, గూడెప్పాడు గ్రామంలో గుండెపోటుతో అమరుడైన సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్ ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు గడ్డం సదానందం,ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండలం, గూడెప్పాడు గ్రామంలో కామ్రేడ్ బొట్ల రాకేష్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి "సంతాప సభ" మాస్ లైన్ వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొట్ల రాకేష్ విద్యార్థి దశ



నుండే విప్లవోద్యమంలో భాగస్వామ్యం అయ్యాడని, విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలో నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేశాడని గుర్తు చేశారు. 13 సంవత్సరాలు వివిధ విప్లవ సంస్థల్లో రహస్య దళాల్లో పనిచేసి ములుగు, భూపాలపల్లి, ఆత్మకూరు, వరంగల్ ప్రాంతాల్లోని ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని రగిలించాడని అన్నారు. ప్రస్తుతం దేశంలో కుల, మతోన్మాద ఫాసిస్ట్ విధానాలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలను సంఘటితం చేసి, సమ సమాజ స్థాపన కోసం విప్లవ పోరాటాలను ఉధృతం చేయాడమే కామ్రేడ్ బొట్ల రాకేష్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రజలంతా దోపిడి, పీడన, అణిచివేతలేని సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవడానికి ప్రజలంతా విప్లవోద్యమం లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, డిబిఎస్ఎఫ్ నాయకులు రాము, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహరావు, ప్రజా సంఘాల నాయకులు జైపాల్ సింగ్, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ నాయకులు మైదం పాణి, రమేష్, ధార లింగన్న, గట్టి కొప్పుల రవి, గనపాక సుధాకర్, హసన్ పర్తి మోహన్ ,అర్షం సుధాకర్,ఆటో యూనియన్ నాయకులు అయోధ్య,ఉద్యమ సహచారులు, కుటుంబ సభ్యులు,విప్లవాభిమానులు,ప్రజాస్వామికవాదులు పాల్గొని ప్రసంగించారు.



# సులువైన మార్గంలో డబ్బులు సంపాదించాలని దొంగతనాలు



నర్సంపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ ( సూర్య ): వరంగల్ జిల్లా నర్సంపేట పోలీస్ స్టేషన్లో టౌన్ సీఐ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నర్సంపేట ఏసిపి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఏసీపీ మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితులు ఒక గ్రూప్ గా ఏర్పడి, వీరు చేసే పనులలో ఎక్కువ సంపాదన లేకపోవడంతో సులువైన మార్గం లో ఎలాగైనా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో రాత్రి సమయములో దొంగతనాలు చేయాలనీ నిర్ణయించుకొని, నర్సంపేట మండలం చుటు ట పక్కల గ్రామాలలో సోలార్ లైట్ పోలుకి ఉండే బ్యాటరీలు దొంగతనం సులువుగా ఉంటుందని అనుకోని గత కొన్ని రోజుల నుండి చంద్రయ్య పల్లి, దాసరిపల్లి, భాంజిపేట, రాజేశ్వర్ రావు పల్లి, ఇటుకాలపల్లీ, ఆకుల తండ, భోజ్య నాయక్ తండ, మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం గ్రామాలలో సోలార్ లైట్ పోలుకి ఉండే మొత్తం 38 బ్యాటరీలు దొంగతం చేసినారు. వాటి విలువ సుమారు రూ. 2,15,000/- వరకు ఉంటుందని ఏసీపీ తెలిపారు.ఈ రోజు తెల్లవారు జామున మల్లి దొంగతనం చేద్దామని వచ్చి రాజుపేట గ్రామ శివారులో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అనుమానం వచ్చి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా సదరు నిందితులు తాము చేసిన బ్యాటరి దొంగతనాల గురించి ఒప్పుకోని, వారు దొంగతనం చేసిన బ్యాటరీలను వారి ఇంటి వద్ద డంప్ చేసుకొని, అదును చూసి ఇతర జిల్లలో స్క్రాప్ చేసి అమ్ముకుంటారని చెప్పారు. అలా దొంగతనం చేసి డంప్ చేసిన 38 బ్యాటరీలను వారి ఇంటి వద్ద నుండి స్వాదినం చేసుకొని చట్ట ప్రకారం వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ నిందితులు చెన్నారావుపేట, ఖానాపురం మండలాల్లో కూడా బ్యాటరీల దొంగతనాలు చేసినట్లుగా ఒప్పుకున్నారని ఏసిపి తెలిపారు. ఏసిపి తెలిపిన ప్రకారం నేరస్తులు వివరాలు: ఎ1: గుంజే సంపత్ తండ్రి. మల్లేష్, వయస్సు: 27 సం:లు, కులము: వడ్డెర, వృత్తి: కూలి, గుడివాడ చౌరస్తా వడ్డెర కాలనీ, పాలకుర్తి గ్రామం, మండలం, జనగామ జిల్లా, ఎ2: గుంటే ప్రశాంత్ తండ్రి. మల్లేష్, వయస్సు: 22 సం:లు, కులము: వడ్డెర, వృత్తి: కూలి, గుడివాడ చౌరస్తా వడ్డెర కాలనీ, పాలకుర్తి గ్రామం, మండలం, జనగామ జిల్లా, ఎ3: గండికోట మహేష్ తండ్రి. రవి, వయస్సు: 23 సం:లు, కులము: వడ్డెర, వృత్తి: కూలి, తీగారం గ్రామం, జాఫర్గడ్ మండలం, జనగామ జిల్లా, ఎ4: బోసు సాంబరాజు తండ్రి. సారయ్య, వయస్సు: 23 సం:లు, కులము: వడ్డెర, వృత్తి: కూలి, తీగారం గ్రామం, జాఫర్గడ్ మండలం, జనగామ జిల్లాగా ఉన్నాయి. ఈ వ్యవహారంలో కానిస్టేబుల్ నాగరాజు చాకచక్యంగా వ్యవహరించారని కానిస్టేబుల్ నాగరాజును ఏసీపీ అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్సై లు పాల్గొన్నారు.




# బంద్‌కు పిలుపునిచ్చిన బీసీ నాయకులు



జనగామ టౌన్అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : జనగాం జిల్లాలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై హైకోర్టు విధించిన స్టేను తీవ్రంగా ఖండిస్తూ, వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఏకగ్రీవంగా పలు తీర్మానాలు ఆమోదించారు.ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా జాయ మల్లేష్ (కురుమ), పండుగ హరీష్ ముదిరాజ్ నేతృత్వం వహించారు.అలాగే ఈ సమావేశానికి బీసీ జేఏసీ కన్వీనర్‌గా సేవెల్లి సంపత్ (కురుమ)ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.సేవెల్లి సంపత్ మాట్లాడుతూ, రాబోయే అక్టోబర్ 18న జరగబోయే బీసీ బంద్‌కు అన్ని వ్యాపార సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, అదేవిధంగా విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో మూసివేయాలని కోరారు.బీసీల హక్కులను కాపాడుకునే దిశగా రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో ప్రముఖ బీసీ జేఏసీ నాయకులు దూడల సిద్దయ్య గౌడ్, డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్,సాదిక్ హాలీ, మంగంపల్లి రాజు, ప్రశాంత్ యాదవ్, మరియు బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకుడు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడారు.హైకోర్టు స్టేను తక్షణమే రద్దు చేయాలని, బీసీలకు తగిన న్యాయం జరగాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన అక్టోబర్ 18 బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, జనగాం జిల్లాలో కూడా బంద్‌ను విజయవంతంగా అమలు చేయాలని సమావేశం నిర్ణయించరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిక్కుడు బాలయ్య ముదిరాజ్ (రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు), రామేశ్వర్ చారి, చౌదర్పల్లి చంద్రశేఖర్, ధర్మపురి శ్రీనివాస్, పిట్టల రజనీకాంత్, బోళ్ల రాజ్ కుమార్, నీల సాంబరాజు, మారబోయిన శ్రీనివాస్ ఎన్ మహేందర్, సత్యం శ్రీనివాస్, శైలేంద్ర శ్రీనివాస్, కే. రాజు, చంద్రమౌళి, ఎం. సత్తయ్య, శ్రీనివాస్ నరసింహులు, సమ్మయ్య యాదవ్, కే. అవినాష్, మదన్, చింతకింది మల్లేష్, బోళ్ల సంపత్ యాదవ్, పూర్ణచందర్, శేఖర్ పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్

## - ప్రజాసమస్యల కోసం పార్టీలో పోరాడిన పెరుమాండ్ల గుట్టయ్య
## - ఏఐసీసీ అబ్జర్వర్ పట్నాయక్‌కు దరఖాస్తు అందజేసిన గుట్టయ్య





నెల్లికుదురు అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): 2010 నుండి పార్టీలో విధేయుడుగా ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాడుతూ వస్తున్నానని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్, మాజీ ఎంపీటీసీల సంఘం రాష్ట్ర కార్యదర్శిపెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అబ్జర్వర్పట్నాయక్‌కి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి కోసం మండలంలోని నైనాల గ్రామానికి చెందిన నైనాల పార్వతమ్మ గూడెం మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య దరఖాస్తు అందజేశారు.అనంతరంవిలేకరులతో ఆయన మాట్లాడుతూ2010 నుండి పార్టీ కోసం ప్రజల కోసంఅనేక దర్నాలు పోరాటాలునిర్వహించామని, 2019లో నైనాలపార్వతమ్మ గూడెం గ్రామాలకు ఎంపీటీసీగా పనిచేస్తూ,ఎంపీటీసీల రాష్ట్రకార్యదర్శిగా కిసాన్ కాంగ్రెస్ పార్టీస్టేట్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తూ సూర్యాపేట జనగాం ఇన్చార్జులుగా ఉంటూఆ జిల్లాలోని కిసాన్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేయడం జరిగింది అని అన్నారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసంకృషి చేయడం జరిగిందని అన్నారు.మహబూబాబాద్ డిసిసి జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినట్లయితేపెద్దల ఆశీర్వాదం అన్ని వర్గాల ప్రజలకుసమన్యాయం చేస్తే ముందుకు తీసుకు వెళ్తానని అన్నారు.

# ఈటల జోలికి వస్తే అంతుచూస్తాం

- ఈటల పై అనుచిత వాఖ్యలు చేసిన వారికి పరువు నష్టం నోటీసులు
- ఈటల రాజేందర్ తరుపున నోటీసులు జారీ చేసిన ప్రముఖ న్యాయవాది బండి కళాధర్
- ఒక్కొక్కరి పై రూ.2 కోట్లకు పరువు నష్టం దావా



కమలాపూర్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వాఖ్యలు చేసిన వారికి ప్రముఖ న్యాయవాది బండి కళాధర్ లీగల్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ లోని ఈటల రాజేందర్ నివాసం వద్ద బుధవారం బండి కళాధర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏడు సార్లు ఎమ్మెల్యేగా,రెండు సార్లు మంత్రిగా ప్రస్తుతం మల్కాజిగిరి ఎంపీగా, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గా దేశ,రాష్ట్ర రాజకీయాల్లో పాలుపంచుకుంటున్న ఈటల రాజేందర్ పై అసత్య, అనాలోచితంగా ఆరోపణలు చేయడంతోపాటు అనుచిత వాఖ్యలు చేస్తూ ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠను దిగజార్చేలా, రాజకీయాలతో సంబంధం లేని ఆయన కుటుంబ సభ్యులను దూషిస్తూ కుటుంబ ప్రతిష్ఠను దిగజార్చేలా రాతలు రాసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు భోగం అజయ్, కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాట్ల రాజు కుమార్, ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన జవ్వాజి కుమారస్వామి, దాంసాని కుమార్, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్



పొంగంటి సంపత్, వీణవంక మండలం ఎలుబాక గ్రామానికి చెందిన ఎడ్ల రాకేష్,తాళ్లపెల్లి మహేష్ గౌడ్ వాట్సప్ గ్రూపులలో, సోషల్ మీడియాలో షేర్ చేశారని అన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ ని దూషిస్తూ, ఆయన వ్యక్తి గత, కుటుంబ ప్రతిష్ఠను దిగజార్చేలా వాట్సప్ సహా పలు సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేశామని దానితో పాటు ఒక్కొక్కరి పై రూ.2 కోట్లకు పరువు నష్టం దావా వేసేందుకు బుధవారం నోటీసులు జారీ చేసినట్టు అడ్వకేట్ బండి కళాధర్ పేర్కొన్నారు. రాజకీయాల్లో విధాన పరమైన విమర్శలు ఉండాలే తప్ప వ్యక్తిగత దూషణలకు పోయి అనవసరంగా కుటుంబ వ్యవహారాలను వ్యక్తిగత విషయాలను కించపరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈటల రాజేందర్ పై అసత్యపు ఆరోపణలు చేసిన కించపరిచేలా మాట్లాడిన చూస్తూ సహించేది లేదని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజేఐ దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసు పెట్టాలి

- సీజేఐ గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగం పై జరిగినట్టే
- సీజేఐ పై జరిగిన దాడికి నిరసనగా 17 న ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి
- శనిగరపు రవీందర్ మాదిగ

కమలాపూర్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల ఇన్చార్జి శనిగరపు రవీందర్ మాదిగ అన్నారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కమలాపూర్ టౌన్ అధ్యక్షులు కొయ్యడ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్య కర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. కోర్టులో జరిగిన దాడి కేవలం గవాయ్ పై జరిగిన దాడి కాదని భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దళితుడైన బిఆర్ గవాయ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కావడం కొన్ని ఆదిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని మండిపడ్డారు. అడ్వకేట్ రాకేష్ కిషోర్ కుల దురాహంకారంతో దాడి చేసినట్లు గా కనిపిస్తుందన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు న్యాయవ్యవస్థలో పునరావృత్తం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని నిరసిస్తూ ఈ నెల 17న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందని అధిక సంఖ్యలో దళిత కుటుంబ సభ్యులు మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు బోయిని సంపత్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుల్ల శ్రీనివాస్ మాదిగ, పుల్ల అద్భుతరావు మాదిగ, అంకిళ్ల రాజమల్లు మాదిగ, పుల్ల హేమంత్ మాదిగ, గాజుల సురేష్ మాదిగ, శనిగరపు ఆనందం మాదిగ, మొగిలిచర్ల మధు, కుమ్మరిస్వామి, శనిగరపు జయరాజు పాల్గొన్నారు.



# గావో విశ్వస్య మాతరః

- ప్రతివ్యక్తి గోవుల పట్ల విజ్ఞానాన్ని పెంచుకోవాలి
- జిల్లా ప్రముఖ్ కృష్ణమూర్తి
- గోవిజ్ఞాన పరీక్షలో జిల్లా స్థాయిలో సింగరం దీక్షిత్ ఎంపిక



నెల్లికుదురు అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):భారతదేశంలో గోవులుమాతృమూర్తికి నిదర్శనంగా చూపిస్తారని, వేదాలలో గోవులకు ప్రత్యేకంగా గావో విశ్వస్య మాతరః అనేపదాన్ని లిఖించబడి ఉన్నదని, అందులో భాగంగాన ేఇటీవల పాఠశాలల వారిగామండల స్థాయి,అక్టోబర్ 12వ తేదీన జిల్లాస్థాయి గోవిజ్ఞాన పరీక్షలు నిర్వహించడం జరిగింది.బుధవారం జిల్లాస్థాయి గో విజ్ఞాన పరీక్షలలో గెలుపొందిన విద్యార్థులలో జిల్లా స్థాయిలో మొత్తంగా 77 మందిజిల్లాస్థాయిలో గెలుపొందారని, నెల్లికుదురు ఆదర్శ పాఠశాలలోతొమ్మిదవ తరగతి చదువుతున్న సింగరం దీక్షిత్ 40 మార్కులకు గాను 38మార్కులు సాధించి ముందంజలో గెలుపొందాడని జిల్లా ప్రముఖ్ కృష్ణమూర్తి తెలిపారు. అనంతరం ఆయన చరవాణిలో మాట్లాడుతూ గోవిజ్ఞానాన్ని నేటి యువతలో పెంపొందించడానికి ఇది ఒక రకమైన చర్య అనిగోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానంఅనే పేరుతో ఓహే వైష్ణవతాగూర్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలోగో విజ్ఞాన పరీక్షలుమూడు స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు మూడవ స్థాయికి అర్హులని,మూడు వస్తాయి పోటీలలో తెలంగాణ మొత్తం జిల్లాకు వందమంది చొప్పునఅక్టోబర్ 26వ తేదీన హైదరాబాదులోస్టేట్ లెవెల్ గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.తృతీయ స్థాయిలో పాల్గొనే విద్యార్థులు తల్లిదండ్రులతోవచ్చి సమాజంలో పర్యావరణ రక్షణ, కుటుంబ జీవనం, గోవుల పట్లమన బాధ్యత వంటి విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు.తృతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్,కేంద్ర మంత్రులు,గో సేవా విభాగంలో పనిచేస్తున్నఅఖిల భారత స్థాయిలో ప్రఖ్యాతి పొందిన నాయకుల చేతులమీదుగా ప్రథమబహుమతి లక్ష రూపాయలు,విజయ బహుమతి 50,000, తృతీయ బహుమతి 25000నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని అన్నారు.

# రిజర్వేషన్ సాధనకు వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ జిల్లా కమిటీ నియామకం

- చైర్మన్ గా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్
- వర్కింగ్ చైర్మన్‌గా దొడ్డపల్లి రఘుపతి



హసన్పర్తి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య). హన్మకొండ నయీమ్ నగర్ లో బుధవారం బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్లుగా దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మెలా శోభారాణి, కోఆర్డినేటర్ గా తంగళ్ళపల్లి రమేష్, గాజు యుగేందర్ యాదవ్ లను ఎన్నుకున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రకటించారు. బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఏర్పడ్డ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నేల 18న నిర్వహించ తలపెట్టిన బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, బస్సులు, ప్రైవేట్ వెహికిల్స్ బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ లో పాల్గొని బీసీ రిజర్వేషన్ల సాధనకై తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

సూర్య

గురువారం 16 అక్టోబర్ 2025

# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

## - మహబూబాబాద్ జిల్లా బీసీ నాయకులు పెద్ద కాసు కుమారస్వామి, నూకల సురేందర్

కొత్తగూడ అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలనీ కొత్తగూడ మండలకేంద్రంలో అన్ని కులాల అధ్యక్ష,కార్యదర్శుల ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా బీసీ నాయకులు పెద్ద కాసు కుమారస్వామి, నూకల సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలి అని అందుకు అనుకూలంగా ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బంద్ ను విజయవంతం చేయాలి అనిపిలుపునిచ్చారు. కొత్తగూడ మండల కేంద్రంలో బీసీ బంద్ ను విజయవంతం చేస్తామని అన్ని కులలా అధ్యక్షా కార్యదర్శులు ముక్తా కంఠంతో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షులు బండి మలేష్ యాదవ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షా కార్యదర్శులు ఈరబోయిన అశోక్, అల్లాడి రాజు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షా కార్యదర్శులు దానం వెంకన్న పటేల్, పడాల నాగేశ్వరావు పటేల్, పద్మశాలి సంఘం మండల




అధ్యక్షాకార్యదర్శులు కుసుమ రాజాన్ బాబు, గుల్లేపల్లి శ్రీను, లక్కమారి కాపు సంఘం మండల అధ్యక్షాలు పెంతల శ్రీనివాస్, కుర్మా సంఘం మండల అధ్యక్షా కార్యదర్శులు ముదురు మల్లయ్య, దయ్యాలా సదానందం, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కంచర్ల సత్యం, రాపాక బ్రహ్మచారి,నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షా కార్యదర్శులు కొలిపాక సధానందం, మల్యాల భిక్షపతి, నాగబెల్లి శోభన్ బాబు, రజక సంఘం మండల అధ్యక్షా కార్యదర్శులు పరకాల సాంబయ్య, ఉల్లెంగుల రమేష్, మేర సంఘం మండల అధ్యక్షా కార్యదర్శులు గంగపురం భిక్షపతి, కీర్తి అనిల్, గంగిరెద్దుల సంఘం మండల అధ్యక్షాలు ఆవుల సతీష్, పూసలి సంఘం మండల అధ్యక్షా కార్యదర్శులు మద్దెబోయిన నర్సింగం, ముదురుకోళ్ల వెంకన్న, వడ్డెర సంఘం మండల అధ్యక్షా కార్యదర్శులు వల్లపు రమేష్, శివరాత్రి ఐలుమల్లు, శాలివాహన సంఘం మండల అధ్యక్షులు దామరా విరస్వామి, మండల బీసీ సీనియర్ నాయకులు కొమ్మనబోయిన వేణు యాదవ్, అడ్వకేట్ తాటిపర్తి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలి
- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం దేవరుప్పుల మండల పరిధి కామరెడ్డిగూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక రైతులతో ముచ్చటించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవాలిసిన జాగ్రత్తలను సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నిర్వాహకులు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలన్నారు. నిర్వాహకుల వల్ల రైతులకు ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే సమాచార అందించాలన్నారు. అవినీతికి పాల్పడితే సహించేది లేదని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయని రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు ఐకెపి ప్రతినిధులు మండల అధ్యక్షుడు రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే అవగాహన సదస్సు



చెన్నారావుపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : అక్టోబర్ 15న, గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే సందర్భంగా బోజెరువు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ అధ్యక్షతన సైన్స్ టీచర్ పరమేశ్వర్ ఈ కార్యక్రమం పై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, మన జీవితాన్ని మార్చే ముఖ్యమైన అలవాటు అని మన కంటికి కనపడని క్రిములు మన చేతులపై నిరంతరం ఉంటాయన్నారు. సరిగా చేతులు కడుక్కోకపోతే, ఈ క్రిములు మన కడుపులోకి వెళ్లి జబ్బులను కలిగిస్తాయి ముఖ్యంగా డయేరియా మరియు జలుబు వంటివి కలుగజేస్తాయని సబ్బుతో చేతులు కడుక్కోవడం అనేది అత్యంత చవకైన, సులువైన మరియు శక్తివంతమైన టీకా! అని అన్నారు. అదేవిధంగా టాయిలెట్ వాడిన తర్వాత, మరియు తినే ముందు తప్పనిసరిగా చేతులు కాళ్లు సబ్బుతో శుభ్రంగా కడగాలనీ. పిల్లలందరూ ఈరోజు నుంచే, సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం మొదలుపెట్టి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, శ్వేతాశ్రీ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం 94వ జయంతి





గూడూరు అక్టోబర్ 15 మేజర్ న్యూస్( సూర్య): దివంగత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త గౌరవ ఏపీజే అబ్దుల్ కలాం గారి 94వ జయంతి వేడుకలను గూడూరు అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా గూడూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం బస్టాండు ప్రాంగణంలో మొక్కలు నాటారు అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రైవేటు అనంతరం ఆసుపత్రులలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు జయంతి వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గూడూరు సిఐ శ్రీ సూర్యప్రకాష్ మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవలను కొనియాడారు. ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో ఏర్పాటైన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ వారియొక్క సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న, ప్రధాన కార్యదర్శి ముక్తవరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఊకే లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి నూనావత్ వీరన్న, క్రీడా కార్యదర్శి వెనుక ప్రభాకర్, కోశాధికారి భత్తుల శ్రీనివాస్, సలహాదారులు మరియు కార్యవర్గ సభ్యులు కన్న వెంకటేశ్వర్లు, సంగెపు స్వామి, బీరం వెంకటరెడ్డి, అయిలబోయిన వీరయ్య, బుర్రి కొమరయ్య, ముంజాల పూర్ణచందర్, బట్టు సారయ్య, గజ్జి మల్లయ్య, సయ్యద్ కరీం, సిహెచ్ దేవేందర్రావు లతోపాటు సభ్యులు లక్ష్మణ్ నాయక్, బాబు, మొగిలి, మహేష్, లక్ష్మణ్, వెంకన్న, అమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రాణ రక్షణ చైతన్యం పెంపు



**- వైద్యుల సూచనలతో ప్రాక్టికల్ శిక్షణ**

భీమదేవరపల్లి, అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని వంగర పి.వి. రంగారావు గురుకులంలో ప్రాణాలను రక్షించే అత్యవసర పద్ధతి "సి.పి.ఆర్" పై అవగాహన, హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య నిపుణులు డాక్టర్ రుబీనా, డాక్టర్ రెహమాన్ లు పాల్గొని సి.పి.ఆర్ పద్ధతిని ప్రదర్శించారు. గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోయిన వేళ అవసరమైన ప్రాథమిక చర్యలను వివరిస్తూ, సురక్షితంగా ప్రాణరక్షణ ఎలా చేయాలో ప్రత్యక్షంగా అభ్యాసం చేయించారు. అనంతరం ప్రిన్సిపల్ అఫ్రిన్ సుల్తానా మాట్లాడుతూ.. "ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులలో మానవతా విలువలు, సత్వర ప్రతిస్పందన సామర్థ్యాలను పెంపొందిస్తాయి" అని తెలిపారు. కార్యనిర్వాహకులుగా సూపర్‌వైజర్ మోహన్, ఆషా, ఏ.ఎన్.ఎం, వైద్య సిబ్బంది సమన్వయం చేశారు. చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయులు నేర్చుకున్న సి.పి.ఆర్ దశలను ప్రాక్టీస్ చేసి తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రతి వ్యక్తి ప్రాణాలను రక్షించే సామర్థ్యం కలిగి ఉండాలి అనే సందేశం ప్రతిధ్వనించింది.

# ఘనంగా పోషణ మాసోత్సవం







గూడూరు అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మట్టేవాడ సెక్టార్ అంగన్వాడి టీచర్స్ సూపర్వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో బుధవారం రోజు ఏర్పాటు చేసిన పోషణ మాసోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐసిడిఎస్ సిడిపిఓ నిలోఫర్ ఆజ్మీ మాట్లాడుతూ చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలు కిశోర బాలికలు చిన్నపిల్లలు బాలింతలు గర్భిణీలు పౌష్టికాహారంగా తీసుకోవాలని వాటి వల్ల ఆరోగ్యంగా పెరుగుతారని ఆకుకూరలు పండ్లు పాలు పోషకాహారం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు, అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు త్రీ ప్లస్ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు, ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు తల్లులు ఏసి డిపిఓ నీలిమ సెక్టార్ టీచర్స్ పాల్గొన్నారు.

# ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలి**

**పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



కొడకండ్ల,అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బుధవారంకొడకండ్ల మండలంలోని రామవరం లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక రైతులతో ముచ్చటించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవాలిసిన జాగ్రత్తలను సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నిర్వాహకులు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలన్నారు. నిర్వాహకుల వల్ల రైతులకు ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే సమాచార అందించాలన్నారు. అవినీతికి పాల్పడితే సహించేది లేదని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయని రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు ఐకెపి ప్రతినిధులు మండల అధ్యక్షుడు రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును పార్లమెంట్‌లో అమలు చేయాలి

**- బీసీ నేతల డిమాండ్**




కొడకండ్ల,అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్రం లోస్థానిక సంస్థలలోబీసీ 43శాతం బిల్లు ను అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ కు రాష్ట్రపతి కీ గవర్నర్ కు నివేదిక లు పంపారనీ, కేంద్రం బీసీ లకు అన్యాయం చేయడం కోసం పెండింగ్ చేస్తొందనీ, వారు ఆవేధన వ్యక్తం చేసారు, అధిక జనాభా ఉన్న బీసీ లకు రాజ్య అధికారం కోసం బీసీలంత ఏకమై ఉద్యమానీఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ నాయకుడు పొడిశెటి వెంకన్న, గుండె బోయిన ఉప్పలయ్య, తండ రమేష్, ఎలికటే సోమన్న,దేశగానీ హరగోపాల్, వెంకట్‌రామ్ పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రాల కేటాయింపు: ఏవో పద్మ



భీమదేవరపల్లి, అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య): వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద 2025-2026 సంవత్సరానికి రైతుల కోసం భీమదేవరపల్లి మండలానికి పలు ఆధునిక వ్యవసాయ యంత్రాలు కేటాయించబడ్డాయని మండల వ్యవసాయ విస్తరణ అధికారిని పద్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన వివరాలను బుధవారం ఆమె వెల్లడించారు. యాంత్రిక పరికరాల వినియోగం ద్వారా దిగుబడులు పెంపుతో పాటు శ్రమను తగ్గించడమే ఈ పథకం లక్ష్యమని ఆమె సూచించారు. ఈ ఏడాదికి మండలానికి మొత్తం రోటవేటర్లు 7, చేతి పంపులు 143, తైవాన్ పంపులు 29, కల్టివేటర్లు 10, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్లులు 1, పవర్ విడర్ 1, బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్ 1, అలాగే గడ్డి కట్టలు చుట్టే యంత్రాలు 2 కేటాయించడం జరిగిందని, రైతులకు సబ్సిడీ ఆధారంగా ఈ యంత్రాలు అందించబడతాయని అన్నారు. యంత్రాల కోసం పాస్ బుక్, ఆధార్ కార్డ్, అప్లికేషన్ ఫామ్ సమర్పించాలని, రోటవేటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే తప్పనిసరిగా ట్రాక్టర్ ఆర్‌సి కూడా జత చేయాలని, కంపెనీ కొటేషన్లు అందజేయాలని పేర్కొన్నారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ముల్కనూర్ రైతు వేదికలో సంప్రదించాలని ఏవో సూచించారు.

# తల్లి ప్రేమను చాటుకున్న శునకం





దంతాలపల్లి,అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): సాధారణంగా అన్ని జీవాలకు ఆకలి బాధలు ఒకేలా ఉంటాయి. ఒక్కోసారి తీవ్రమైన ఆకలితో వాటికి జాతి వైరం కూడా గుర్తుండదు.అలా కొన్ని జాతుల పిల్లలు ఇతర జాతుల చెంతకు చేరి పాలు తాగి ఆకలి తీర్చుకున్న సందర్భాలు చూశాం. తాజాగా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన శ్రీధర్ ఇంట్లో తల్లి లేని పిల్లి పిల్లలు శునుకం వద్దకు వెళ్లి పాలు తాగుతున్నాయి. దీంతో శునుకం అక్కడే ఉండి పిల్లి పిల్లలకు ఆకలి తీర్చుతుంది. దీన్ని గ్రామస్తులు ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు. జాతి వైరం వీడి పిల్లి పిల్లలకు పాలిచ్చి శనకం తల్లి ప్రేమను చాటిందని పలువురు అంటున్నారు.

# ఇండ్ల స్థలాలు త్యాగం చేసిన ఏసిరెడ్డి వాసులు




## - సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 15 మేజర్ న్యూస్): జనగామ పోరాటాలు ఉద్యమాలతో ఏర్పడిన జనగామ జిల్లాకు ప్రజలకు అందుబాటులో కలెక్టరేట్ ఉండాలని ఏసి రెడ్డి నగర్లో గుడిసే వాసులు నాడు త్యాగం చేసిన ఫలితమే...వారికి పునరావాసం పథకం కింద ఎల్లంల రోడ్డుకు నిర్మించిన రెండు పడకల గదుల ఇండ్లలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సరియైన కరెంటు సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం తో వాల్లని వాల్ల త్యాగాన్ని విస్మరించడమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు ఎసిరెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మున్సిపల్ పౌర సేవలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా తను మాట్లాడుతు. జనగామ జిల్లా కోసం పోరాడిన వారిలో నాటి ఏసి రెడ్డి నగర్ గుడిషావాసులు ముందు వరుసలో ఉన్నారని అలాగే జిల్లా ఏర్పడ్డాక ప్రజలందరి కోసం అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు యువజన సంఘాలు కోరిక మేరకు ఇండ్లు స్థలాలు త్యాగం చేసిన వారికి జనగామ పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారు అక్కడ సరైన వసతులు లేక అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీ లేక వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మురుగు నీరు ఇండ్ల మధ్య నిలిచి దోమలు ఈగలు తో రోగాల బారిన ప్రజలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏసిరెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి మోడల్ కాలనీగా పట్టణంలో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కి డిమాండ్లతో కూడిన మెమోరాడం ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇరి అహల్య జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి విజయేందర్ బిట్ల గణేష్ గంగాపురం మహేందర్ పట్టణ కమిటీ బూడిది ప్రశాంత్ పల్లెర్ల లలిత పందిళ్ళ కళ్యాణి శాఖ కార్యదర్శిలు పాము బిక్షపతి బూడిద శ్రీకాంత్ సోల్తి రాములు చిదురాల ఉపేందర్ ఎండి మునీర్ కుంటి మురళి గాడి శివ మారబోయిన మల్లయ్య ధరావత్ గంగమ్మ అంజమ్మ బండి సిద్ధమ్మ చీర రజిత బిట్ల లక్ష్మి ఎర్ర రజిత రా%శీ% మల్లయ్య నానగిరి సోమేశ్ సంపత్ ఎల్లయ్య షాడ సునీత తాండ్ర సునీత నాగిళ్ల పద్మ గజ్వేల్లి మానస పసులాది ఎల్లమ్మ బొట్ల ఎలేంద్ర కల్లెపు స్వప్న బచ్చ పారిజాత శనిగేచర్ల శిరీష యాదలక్ష్మి అశోకు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పోషణ మాసం కార్యక్రమాలు

## - పోషణ మాసంలో పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన
## - ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి




దేవరుప్పుల అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి, దేవరుప్పుల అంగన్వాడి కేంద్రాలలో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లులకు, పిల్లలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు, నువ్వులు, బెల్లం వంటివి రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని, చక్కెర, నూనె వాడకాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. పిల్లల ప్రీస్కూల్ కార్యక్రమాలు పిల్లల అభివృద్ధి కార్డ్స్ తల్లులకు చూపించడం జరిగింది. ప్రైవేట్ స్కూలుకు దీటుగా అంగన్వాడిలో పిల్లల అభివృద్ధి జరుగుతుందని తల్లులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రతి గర్భిణీ బాలింత తప్పకుండా ఒక పూట అంగన్వాడీ సెంటర్లో భోజనం చేయాలని ఆ భోజనంలో అన్ని రకాల పోషకాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణ రహిమత్ బీ సులోచన అంజమ్మ పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మవతి ఆయాలు విజయ సరోజ తల్లులు గర్భిణీలు కిషోర్ బాలికలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





# గురుకులాల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా సమన్వయ అధికారి పి. శ్రీనివాసరావు

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను మిగిలిపోయిన సీట్లను బాలురు 5వ తరగతి మరియు 9వ తరగతిలో బాలికలు 5, 6, 7, మరియు 9వ తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా సమన్వయ అధికారి పి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత, ఆసక్తి గలవారు ఈనెల 16, 17న ప్రవేశ పరీక్ష హాల్ టికెట్, ధ్రువపత్రాలతో మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సంప్రదించాలన్నారు. 5వ తరగతిలో ప్రవేశం కొరకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ విటిజి సెట్ - 2025 రాసిన వారితోపాటు ఎంట్రన్స్ టెస్ట్ రాయని వారు కూడా అర్హులని తెలిపారు. 6వ తరగతి నుండి 9వ తరగతులలో ప్రవేశం కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బ్యాక్లాగ్ వేకెన్సీ ఎగ్జామ్ బి.ఎల్.వి సెట్ - 2025 ఎంట్రెన్స్ రాసిన వారితో పాటు రాయని వారు కూడా అర్హులని తెలిపారు.కావలసిన సర్టిఫికెట్స్..ఎంట్రన్స్ రాసిన ఎగ్జామ్ హాల్ టికెట్ (పరీక్ష రాసిన వారు) ర్యాంక్ కార్డ్ (పరీక్ష రాసిన వారు) కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు (పరీక్ష రాసిన వారు రాయని వారు అందరూ తీసుకురావలెను) ఆసక్తి గల విద్యార్థులు ఈనెల అక్టోబర్ 16, 17 తేదీలలో సాయంత్రం 5 గంటల లోపు మీ దరఖాస్తును జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/ కళాశాల నందు సమర్పించాలని తెలిపారు.సీట్ల కేటాయింపు..పరీక్ష రాసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. పరీక్ష రాసిన వారు అందుబాటులో లేకపోతే, పరీక్ష రాయని వారికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

# సి.పి.ఆర్ పై అవగాహన కార్యక్రమం

## - డాక్టర్ హరిక్రిష్ణ

కొడకండ్ల,అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక కొడకండ్ల మండలం లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు), కొడకండ్లలో సి.పి.ఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి హరికృష్ణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హార్ట్ ఎటాక్ గురై అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను తిరిగి బ్రతికించడానికి ఈ సి.పి.ఆర్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. విద్యార్థినులకు ఈ సి.పి.ఆర్ విధానం ప్రాక్టికల్గా చేసి చూపించడం జరిగింది. తరువాత "గ్లోబల్ హ్యాండ్ వాష్ డే" సందర్భంగా సేఫ్ హ్యాండ్ వాషింగ్ విధానాన్ని కూడా విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తమ్మి దిలీప్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.

# టాటా ఏసీ ట్రాలీని ఢీ కొట్టిన ట్రాక్టర్

## - ఒకరు మృతి మరొకరికి గాయాలు





కొత్తగూడ అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలం పెగడపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యా యి. వివరాల్లోకి వెళ్తే కర్ణ గండికి చెందిన బంగారి వెంకటయ్య తన టేకు దుంగలని మంగళవారం రోజున రాత్రి సాదిరెడ్డిపల్లి కి చెందిన యాప సందీప్ యొక్క ట్రాలీలో ఎక్కించుకొని సాదిరెడ్డిపల్లికి చెందిన తన తమ్ముని ఇంటి అవసరాల కొరకు తీసుకొని వస్తుండగా దారి మధ్యలో పెగడపల్లి ఊరి చివరలో బంగారి మల్లయ్య కుంట చెరువు దగ్గర పెగడపల్లి దారి నుండి దుర్గారం వైపు వస్తున్నటువంటి ట్రాక్టర్ డ్రైవర్ అర్వపల్లి మహేష్ ట్రాక్టర్ ను అజాగ్రత్తగా అతివేగంగా నడుపుతూ టాటా ఏసి ట్రాలీని గుద్దగా టాటా ఏసి ట్రాలీ బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న బంగారి వెంకటయ్య( 50) అక్కడికక్కడే మృతి చెందాడు ట్రాలీ ఏసి డ్రైవర్ యాప సందీప్ కు గాయాలపాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతిని కొడుకు బంగారి వినీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ లోకి కొనసాగుతున్న చేరికలు



నడికుడ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : నడికూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుధవారం నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి డా. మలహాల్ రావు గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్ల నవీన్ ఆధ్వర్యంలో హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసం లో బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని,ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్,బీజేపీ నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారి వివరాలు.. బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి జిల్ల భాస్కర్, గ్రామ నాయకులు గోడిశాల రాజయ్య,యువ నాయకులు దుప్పటి ప్రవీణ్, దొమ్మటి లింగయ్య ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ నారగోని కుమారస్వామి,పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ఈర్ల చిన్ని, మాజీ ఎంపిటిసి అప్పం చేరాలు,మాజీ సర్పంచ్ నారగోని అయిలయ్య,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, హనుమకొండ జిల్లా కల్లుగీత అధ్యక్షులు బొమ్మ చంద్రమౌళి,గ్రామ యువ నాయకులు రావుల సురేష్,నడికుడ గ్రామ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జిల్ల కుమారస్వామి,సీనియర్ నాయకులు దుప్పటి ఐలయ్య,మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ మెంట్ ఉద్యోగుల బకాయిల విడుదల చేయాలి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్15 మేజర్ న్యూస్): జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం రిటైర్డ్ ఉద్యోగులబకాయిల సాదన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనైనది నిరసన కార్యక్రమం జిల్లా అద్య క్షుడు బి . లక్ష్మయ్య అద్య క్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో లక్ష్మయ్య మాట్లాడుతూ 2024 మార్చు నుండి రిటైర్ అయిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు 18 నెలల నుండి బకాయిలు చెల్లించకుండా జాప్యం చేయడం వల్ల రాష్ట్రం లో రిటైర్మెంట్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయలు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని బకాయిలు చెల్లించకపోవడం తో పిల్లల పెండ్లి చేయలేక ఇల్లు కట్టుకోలేక,చేసిన అప్పులు తీర్చలేక బ్యాంకు లోన్లు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురవుతూ ఆరోగ్యాన్ని బాగుచేసుకోలేని దయనీయ మైన స్థితి లో ఉన్నామని. బకాయిలు రాక రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 26 మంది పెన్షన్ దారులు కృంగి పోయి అప్పులు బాదలు బరించలేక చనిపోవడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో సంఘీభావం తెలిపిన టిపిటిఎఫ్ టిపిటిఎఫ్రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, హరిబాబు టీఎస్ జిఆర్ఈఏ ప్రదాన కార్యదర్శి,అంబటి రాజయ్య తదితరులు పాల్గొని మాట్లాడతు ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయులకువెంటనే బకాయిలను చెల్లించి పెన్షన్ దారుల చావులను ఆపాలని అన్నారు. అధ్యక్షుడు మిరియాల రమేష్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఇంద్ర సేనారెడి లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాబాదను మానవతాదృకపదంతో ఆలోచించి బకాయిలను వెంటనే చెల్లించి మాకుటుంబాలను ఆదుకోవాలి అని అన్నారు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమం లో జి కృష్ణమూర్తి రామచందర్, కుర్రముల యాదగిరి , పి రవీందర్, డి చలపతి రెడ్డి, డి వి ఎల్ ఎన్ మూర్తి, బి శ్రీనివాస్, రాములు, కృష్ణమూర్తి దాదాపు 50 మంది పెన్షన్దారులు హాజరయ్యారు.



# ప్రభుత్వ పాఠశాల గోడలపై చిత్రాలు, నీతివాక్యాలు వేయించిన దాతలు

## – జీ.ఎన్.కే కన్స్ట్రక్షన్స్ అధినేతలు గౌరిగే నరసింహ కురుమ చిందం భాస్కర్ కురుమ



దేవరుప్పుల అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో దాతలు జి.ఎన్.కే కన్స్ట్రక్షన్స్ అధినేతలు గౌరిగే నరసింహ కురుమ, చిందం భాస్కర్ కురుమ లు పాఠశాల గోడలపై దాదాపు రూ. 25 వేల విలువ చేసే విద్యార్థులకు ఉపయోగపడే చిత్రాలను, నీతివాక్యాలను రాయించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మండలానికి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో నిలువాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు జి.ఎన్.కే కన్స్ట్రక్షన్ అధినేతలను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు ఖాజా కృష్ణ ఉపాధ్యాయ బృందం సిబ్బంది గ్రామస్తులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి రిమాండ్

## – ఎస్సై కే.రవి కిరణ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య) : పోలీసుల విధులను ఆటంక పరుస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మహబూబాబాద్ రూరల్ 2 ఎస్సై కే.రవి కిరణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక తన సిబ్బందితో శనిగపురం గ్రామంలో వెహికల్ చెకింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తుండగా హజార్య తండకు చెందిన బానోతు సుమన్ అనే వ్యక్తి తాగిన మైకంలో పోలిసులతో దురుసుగా ప్రవర్తించి వారి విధులకు ఆటంకం కలి గించాడు అతడిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# యూత్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు జన్మదిన వేడుకలు



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 15 (మేజర్ న్యూస్) : జిల్లాలో సీనియర్ పాత్రికేయుడు పిట్టల మధుసూదన్ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని జాకారం యూత్ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దగ్గర కేక్ కట్ చేసి యూత్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో సీనియర్ పాత్రికేయునిగా, సౌమ్యునిగా ఎంతోమందితో స్నేహభావంగా ఉన్న పిట్టల మధుసూదన్ జన్మదిన వేడుకలలో పెద్ద సంఖ్యలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.